

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 143 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 29 సెప్టెంబర్ 2025 | వెల : 4/-

# మా లక్ష్యం ఇదే..

## రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం



- న్యూయార్క్‌లో ఉన్న వాళ్లను ఫ్యూచర్ సిటీకి రప్పిస్తా
- పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా..
- ఫ్యూచర్ సిటీపై కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారు
- ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు చాలామంది కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు
- చేయకూడని రాద్ధాంతాలు చేస్తున్నారు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.
- ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచించారు
- గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు
- ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం

హైదరాబాద్

ఫ్యూచర్ సిటీపై కొందరూ కావాలనే రాజకీయం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనకు ఇక్కడ భూములు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ నిర్మాణమని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచించారని నొక్కిచెప్పారు. - మిగతా3లో




## 470 మంది పరిశీలకులు

- బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ
- ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారు
- 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు
- అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించాం



## మళ్లీ భారీ ఎన్‌కౌంటర్

- మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం
- భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి
- కొన్ని గంటల తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి
- తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు 71 మంది మావోయిస్టులు.. ఒకే సారి రాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే



## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు

- అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు
- సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు
- హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి
- ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలి

హైదరాబాద్

బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి అని ఆర్టీసీ అధికారులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం - మిగతా3లో

## మన వ్యవస్థలోనే ఏదో లోపముంది

- వరుస తొక్కిసలాట ఘటనలపై థరూర్
- దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఇటువంటి ఘటనలు మన వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నాయి
- భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమవ్వాలి



# కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే

- తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులు పంచారు..
- అందుకే అచ్చంపేటలో కాంగ్రెస్ బాకీ కార్డు పంచబోతున్నాం.
- ఆరు గ్యారెంటీలు అన్నాడు.. ఎన్నో కథలు చెప్పిండు..
- ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పొంకనాలు కొట్టిండు..
- తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకుంటే.. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం కొత్త నవోదయ స్కూల్ ఇవ్వలేదు.

అచ్చంపేట

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెలరేగిపోయారు. ఆయన నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ సెటైర్లు వేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన జన గర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నల్లమల పులి కాదు నల్లమల గుంట నక్క, అచ్చంపేట నుండి పారిపోయి కొడంగల్ వచ్చిందని అక్కడి ప్రజలు చెప్తున్నారు. ఈసారి మేము కొడంగల్‌లో తరిమిస్తే ఆ గుంట నక్క ఎటు పోతుందో అని కొడంగల్ ప్రజలు అంటున్నారు. నల్లమల గుంట నక్క అని ఆయనను ఉట్టిగనే అనట్లేదు.. ఎందుకంటే ఓటేస్తే - మిగతా3లో





## అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలే ధరించండి

- స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారు
- కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ.. గత 11 ఏళ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగింది
- ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి
- రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలి

# మళ్లీ సస్పెన్స్ !




- స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నట్టా.. లేనట్టా..?
- స్థానిక సమరానికి సై అంటోంది రేవంత్ ప్రభుత్వం...!
- ఇటు ఎన్నికలు నిర్వహించేందుకు తామూ సిద్ధమేనంటోంది ఎన్నికల సంఘం.
- అయినా లోకల్ బాడీ ఎలక్షన్స్ గాల్లో దీపమేనా..?
- రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు..
- ఎన్నికలను కావాలంటే వాయిదా వేసుకోమడనడం దేనికి సంకేతం..?
- మొన్నటిదాకా ఇదిగో నోటిఫికేషన్ అదిగో నోటిఫికేషన్ అంటూ ప్రచారం జరిగింది
- ఇప్పుడేమో కావాలంటే ఎన్నికలు వాయిదా వేసుకోవచ్చని హైకోర్టు సలహా

హైదరాబాద్

స్థానిక సమరానికి సై అంటోంది రేవంత్ ప్రభుత్వం! ఇటు ఎన్నికలు నిర్వహించేందుకు తామూ సిద్ధమేనంటోంది ఎన్నికల సంఘం. అయినా లోకల్ బాడీ ఎలక్షన్స్ గాల్లో దీపమేనా..? రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. ఎన్నికలను కావాలంటే వాయిదా వేసుకోమడనడం దేనికి సంకేతం..? ఇప్పుడివే ప్రశ్నలు చర్చనీయాంశమయ్యాయి.. తెలంగాణ ప్రజానీకాన్ని సస్పెన్స్‌లో పడేశాయి..! మాట తప్పేదేలేదు..! మడమ తిప్పేదేలేదు..! బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సమరానికి వెళ్తాం.. సత్తా ఏంటో చూపిస్తామంటూ మాంచి దూకుడు మీదుంది రేవంత్ ప్రభుత్వం. అన్నట్లుగానే రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం సీలింగ్ ఎత్తేయడమే కాదు రిజర్వేషన్ల అమలుకు జీవో కూడా జారీ చేసింది. ఇటు స్టేట్ ఎలక్షన్ కమిషన్ - మిగతా3లో




## 'నా పార్టీ టాప్‌లో లేదా కింద ఉంటుంది'

- ప్రతిపక్ష కూటమి మూడో స్థానానికి పరిమితమవుతుంది
- తన పార్టీ జన్ సూరజ్ 243 సీట్లలో పోటీ చేస్తుంది
- బీహార్ ఎన్నికలపై ప్రశాంత్‌కిషోర్

# తెలంగాణ గ్రూప్-2 ఫలితాలు విడుదల




**783 పోస్టులకు 782మంది ఎంపిక**

**గ్రూప్-2 సర్వీసులకు సంబంధించి 18 కేటగిరీల్లో 783 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ జారీ**

హైదరాబాద్

తెలంగాణలో గ్రూప్-2 ఫలితాలు విడుదలయ్యాయి. ఆదివారం (సెప్టెంబర్28) మధ్యాహ్నం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. 783 పోస్టులకు 782మంది ఎంపికయ్యారు. ఒక పోస్టు మాత్రం భర్తీ కాలేదు. గ్రూప్-2 అబ్బాయిలలో 1.హర్ష వర్ధన్, 2.సచిన్, 3.మనోహర్ రామ్, 4.శ్రీరామ మధు, 5.ప్రితం రెడ్డి టాపర్స్‌లో నిలవగా.. అమ్మాయిలలో 1.వినిషా రెడ్డి, 2.సుస్మిత, 3.శ్రీవేణి, - మిగతా3లో

# అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలే ధరించండి

**ఇంటర్నెట్ డెస్క్:** 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇందుకోసం స్వదేశీ తయారీ ఉత్పత్తులే విక్రయించాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన్‌కీ బాత్ 126వ కార్యక్రమంలో ఆదివారం మోదీ మాట్లాడుతూ.. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి.. ధరించాలని కోరారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారన్నారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించిన ప్పటికీ.. గత 11 ఏళ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగిందని అన్నారు. ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని, కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులనే కొనుగోలు చేయాలన్నారు.

**భారత పుత్రికలు ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలరు..**

భారత నావికాదళానికి చెందిన ఇద్దరు అధికారిణులు, లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపల ధైర్య సాహసాలను ప్రధాని మోదీ ప్రశంసించారు. సముద్ర గర్భంలో వారు చూపుతున్న తెగువను కొనియాడారు. భారత పుత్రికలు కఠినమైన పరిస్థితులను సైతం సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారన్నారు. మన్‌కీ బాత్‌లో భాగంగా వారిరువురితో ఫోన్‌లో సంభాషించారు.

**భగత్ సింగ్, లతా మంగేష్కర్‌లకు నివాళి..**

స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ భారతరత్న, ప్రముఖ గాయని లతా మంగేష్కర్ ల జయంతి సందర్భంగా ప్రధాని మోదీ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. దేశ




స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ ఉరికంబం ఎక్కారని..దానికి ముందు ఆయన ఆంగ్లేయులకు లేఖ రాశారని అన్నారు. ఇందులో తమను ఉరి కంబాలకు బదులు తూటాలతో చంపాలని భగత్‌సింగ్ కోరినట్లు తెలిపారు. ఆ లేఖ ఆయన సాహసానికి నిదర్శనమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భగత్ సింగ్ ఎప్పుడూ ముందుండే వారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. ప్రముఖ గాయని లతా మంగేష్కర్ పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయన్నారు. భారతీయ సంస్కృతి, సంగీతంపై ఆసక్తి ఉన్న ఎవరైనా ఆమె పాటలను విని మంత్రముగ్ధులైపోతారని కొనియాడారు.

**ఛత్ పూజకు యునెస్కో గుర్తింపు: ప్రధాని మోదీ**

ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు (సెప్టెంబర్ 28) తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. ముందుగా ఆయన స్వాంతత్ర్య సమరయోధుడు భగత్ సింగ్‌కు నివాళులర్పించారు. భగత్ సింగ్ ప్రతి భారతీయునికి, ముఖ్యంగా దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకుడని అన్నారు. ఉరి తీయడానికి ముందు భగత్ సింగ్.. బ్రిటిష్ వారికి ఒక లేఖ రాశారు. 'నన్ను, నా సహచరులను యుద్ధ ఖైదీలుగా చూడాలని నేను కోరుకుంటున్నాను. అందుకే ఉరితీయడంతో కాకుండా నేరుగా కాల్చి చంపడం ద్వారా మా ప్రాణాలను తీయాలి' అని ఆయన కోరారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. లతా మంగేష్కర్ జయంతి కూడా ఈ రోజే కావడంతో ప్రధానమంత్రి ఆమెను స్మరించుకున్నారు. ఆమె పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని అన్నారు. లతా దీదీకి హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఆమె ప్రతి సంవత్సరం తప్పకుండా నాకు రాఖీ పంపేదని ?ప్రధాని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రధాని మోదీ లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపతో సంభాషించారు. ఈ ఇద్దరు ధైర్యవంతులైన అధికారులను ప్రజలకు పరిచయం చేయాలనుకుంటున్నానని అన్నారు. ఛత్ పూజను యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ఛత్ పూజ సూర్య దేవునికి సంబంధించిన పూజ. భక్తులు అస్తమించే సూర్యుని ముందు ప్రార్థనలు చేస్తారని ప్రధాని వివరించారు. ఈ పండుగ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందన్నారు. ఛత్ పూజ దీపావళి తర్వాత వచ్చే ముఖ్యమైన పండుగ. భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాల కారణంగా, కోల్‌కతా దుర్గా పూజ కూడా యునెస్కో జాబితాలో భాగమైంది. మన సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తే, ప్రపంచం కూడా వాటి గురించి తెలుసుకుంటుందని మోదీ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న కొన్ని ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను కోరారు. గత 11 ఏళ్లలో దేశ ప్రజలలో ఖాదీపై ఆకర్షణ గణనీయంగా పెరిగిందన్నారు. మన చేనేత, హస్తకళల రంగం కూడా గణనీయమైన మార్పులను చూస్తోందన్నారు. ఇదే కార్యక్రమంలో 100 ఏళ్ల ఆర్‌ఎస్‌ఎస్ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. త్యాగం, సేవా స్ఫూర్తి, క్రమశిక్షణ సంఘ్‌కున్న నిజమైన బలమని ప్రధాని అన్నారు. లక్షలాది మంది స్వచ్ఛంద సేవకులు తమ ప్రతి ప్రయత్నంలో దేశం ముందు అనే స్ఫూర్తితో ముందడుగు వేస్తారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## కరూర్ తొక్కిసలాటలో కుట్ర కోణం..

# మద్రాస్ హైకోర్టుకు టీవీకే

తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ జిల్లాలో టీవీకే ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట అంశం రాజకీయరంగు పులుముకుంది. ఈ తొక్కిసలాట వెనుక కుట్ర కోణం ఉందని, స్వతంత్ర దర్యాప్తు జరపాలని టీవీకే మద్రాస్ హైకోర్టు ను ఆశ్రయించింది. ర్యాలీ జరుగుతుండగా కొందరు రాళ్లు రువ్వారని, ఆ వెంటనే పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారని, దాంతో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని టీవీకే కోర్టుకు తెలిపింది. ఆ గందరగోళ పరిస్థితుల్లోనే తొక్కిసలాట చోటుచేసుకుందని ఆరోపించింది. అందుకే ఘటనపై స్వతంత్ర దర్యాప్తు కోరుతున్నామని సోమవారం మద్రాస్ హైకోర్టులోని మధురై బెంచ్‌లో టీవీకే పిటిషన్ వేసింది. ఘటనపై విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా సీబీఐకి అప్పగించాలని కోరామని టీవీకే న్యాయవాది అరివళగన్ ఓ వార్తా సంస్థకు చెప్పారు. ఘటనలో కుట్ర కోణం ఉందనేందుకు స్థానిక ప్రజల నుంచి తమకు విశ్వసనీయ సమాచారం ఉందని చెప్పారు. అందుకు సంబంధించి కొన్ని సీసీటీవీ దృశ్యాలు కూడా ఉన్నట్లు తెలిపారు. టీవీకే ర్యాలీలో నిబంధనలను ఉల్లంఘించారంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణలను అరివళగన్ తోసిపుచ్చారు. గత రెండు నెలలుగా పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించగా.. ఎక్కడా ఇలాంటి ఘటన చోటుచేసుకోలేదన్నారు. కానీ కరూర్‌లోనే తొక్కిసలాట జరగడంపై సందేహాలు ఉన్నట్లు తెలిపారు. కాగా ఈ తొక్కిసలాటలో 39 మంది ప్రాణాలు కోల్పోయారు. 50 మందికిపైగా గాయపడ్డారు.

**కరూర్ కన్నీరు.. హృదయవిదారక దృశ్యాలు**





ఊపిరి సలపని పరిస్థితుల్లో ప్రాణాల కోసం పాకులాడిన యువత.. చేతులు జోడించి ప్రాణభిక్ష కోరుతూ ఆర్థించిన వృద్ధురాలు.. తన బిడ్డ కనిపించడం లేదంటూ ఓ తల్లి పడ్డ ఆవేదన.. ఆ పక్కనే పడి ఉన్న ఓ చిన్నారి మృతదేహం.. ఇవన్నీ ఇప్పుడు కరూర్ విషాదాన్ని ప్రపంచానికి చూపిస్తున్నాయి. కరూర్ వెలుచామైపురం టీవీకే ర్యాలీలో ఘోర విషాదం.. 39 మందిని బలిగింది. అనుమతించిన దానికంటే రెట్టింపు సంఖ్యల్లో జనం హాజరు కావడం, వాళ్లను పోలీసులు అదుపు చేయలేకపోవడం, ఆంబులెన్స్‌లకు దారి ఇచ్చే క్రమంలో తొక్కిసలాట జరిగిందని స్పష్టమవుతోంది. ఈ ఘటనకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. ఇటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అటు టీవీకే పరిహారాలు ప్రకటించాయి. న్యాయపరమైన విచారణ జరుగుతోంది. అదే సమయంలో.. ఈ ఘటనకు సంబంధించిన ఘటన హృదయ విదారక దృశ్యాలు ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. చెల్లా చెదురైన చెప్పులు, టీవీకే జెండాలు అక్కడి పరిస్థితి తీవ్రతను అద్దం పడుతున్నాయి. పరామర్శకు వచ్చిన నేతలకు తన రెండేళ్ల బిడ్డ విగతజీవిగా మారిందని చూపిస్తూ ఓ తండ్రి పెట్టిన రోదన అక్కడున్నవారిని కంటతడి పెట్టించింది.

### ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం..

## గాజాలో 66 వేలు దాటిన మృతుల సంఖ్య



దాదాపు రెండేళ్లుగా ఇజ్రాయెల్–హమాస్ మధ్య యుద్ధం జరుగుతోంది. అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు ఎదురవుతున్నప్పటికీ హమాస్ రెబెల్స్ లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆపడం లేదు. ఈ దాడువల్ల గాజాలో మృతుల సంఖ్య 66 వేలు దాటింది. దాదాపు 1.68 లక్షల మంది గాయపడ్డారు. గాజా ఆరోగ్య శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో దాదాపు సగం మంది మహిళలు, చిన్నారులేనని అంచనా వేసింది. శిథిలాల కింద వేల మంది చిక్కుకున్నట్లు భావిస్తోంది. గత 24 గంటల్లోనే 79 మంది మరణించినట్లు తెలిపింది. అయితే మొత్తం మృతుల సంఖ్యలో సామాన్య పౌరులు ఎందరు, యుద్ధంలో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదని పేర్కొంది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు మెరుపుదాడులకు పాల్పడటంతో.. హమాస్ నెట్‌వర్క్ అంతమే లక్ష్యంగా అప్పటి నుంచి ఇజ్రాయెల్ గాజాపై విరుచుకుపడుతోంది. ఫలితంగా గాజా జనాభాలో దాదాపు 90 శాతం మంది నిరాశ్రయులయ్యారు. మరణాలతోపాటు పెద్దఎత్తున విధ్వంసం, మానవతా సంక్షోభం, కరవుతో పరిస్థితులు దుర్భరంగా మారాయి. కొన్నిరోజులుగా గాజా సిటీ లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేసింది. మరోవైపు ప్రపంచ దేశాలు నెతన్యాహు సర్కారు తీరును తీవ్రంగా తప్పుపడుతున్నాయి. కాగా ఇటీవల ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా దేశాలు పాలస్తీనాను దేశంగా గుర్తించాయి.

## భారత్ విషయాల్లో జోక్యం చేసుకోం: రష్యా



**ఇంటర్నెట్‌డెస్క్:** ఈ ఏడాది చివర్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల కు ఆయన హాజరయ్యారు. అనంతరం భారత విలేకరులతో మాట్లాడారు. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారని లవ్రోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృతమైన ద్వైపాక్షిక అజెండా ఉందన్నారు. వాణిజ్యం, సైనిక, సాంకేతికత, కృత్రిమ మేధ వంటి కీలక విషయాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగే సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా ఈ ఏడాదిలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాస్కోలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని తెలిపారు. వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యూఎస్‌తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లవ్రోవ్ వ్యాఖ్యానించారు.

## మన వ్యవస్థలోనే ఏదో లోపముంది



**ఇంటర్నెట్ డెస్క్:** కరూర్‌లో సినీనటుడు, టీవీకే పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట లో 39మంది ప్రాణాలు కోల్పోవడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ విచారం వ్యక్తం చేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఇటువంటి ఘటనలు మన వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నాయన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడాన్ని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమవ్వాలని అన్నారు. ప్రముఖులు నిర్వహించే అన్ని రకాల కార్యక్రమాలకు కఠిన నియమాలను, భద్రతా ప్రోటోకాల్‌లను రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మన దేశంలో జనసమూహ నిర్వహణను అమలు చేయడంలోనే ఏదో తప్పు జరుగుతోందని..అందువల్లే ప్రతి ఏడాది ఏదో ఒక ప్రాంతంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. సాధారణ ప్రజల భద్రత, ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని.. జాతీయ స్థాయిలో ఇటువంటి సభలు, సమావేశాల ఏర్పాటుకు కఠిన నిబంధనలు రూపొందించాలని కోరారు. తమిళనాడు కరూర్‌లో విజయ్ ప్రచార ర్యాలీలో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఇక్కడ జరిగిన తొక్కిసలాటలో 40 మంది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో విజయ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 20లక్షలు, గాయపడిన వారికి రూ. 2లక్షలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ. 10లక్షలు, గాయపడినవారికి రూ.లక్ష పరిహారం అందిస్తామని తమిళనాడు సీఎం స్టాలిన్ పేర్కొన్నారు.

## నా పార్టీ టాప్‌లో లేదా కింద ఉంటుంది




**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ టాప్‌లో లేదా అట్టడుగున ఉంటుందని జన్ సూరజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ తెలిపారు. జేడీ(యూ) 25 కంటే తక్కువ సీట్లు గెలుచుకుంటుందని, బీజేపీ కూడా ఓడిపోతుందని జోస్యం చెప్పారు. ప్రతిపక్ష కూటమి మూడో స్థానానికి పరిమితమవుతుందని అంచనా వేశారు. తన పార్టీ జన్ సూరజ్ 243 సీట్లలో పోటీ చేస్తుందని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదని స్పష్టం చేశారు. తన పార్టీ అగ్రస్థానంలో లేదా దిగువన ఉంటుందని అన్నారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అన్నది నాలుగు లేదా ఐదు రోజుల్లో తాను నిర్ణయిస్తానని ఎన్నికల వ్యూహకర్తగా, సలహాదారుగా పనిచేసి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే తన కుటుంబంలో ఎవరూ ఎన్నికల్లో పోటీ చేయబోరని స్పష్టం చేశారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వంపై ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. జేడీ(యూ) నేత, బీహార్ మంత్రి అశోక్ చౌదరికి పరువు నష్టం నోటీసు పంపుతానని తెలిపారు. రూ. 200 కోట్ల అవినీతికి ఆయన పాల్పడినట్లు ఆరోపించారు. కోట్ల విలువైన ఆ భూమిని తన పీఏ పేరుతో ఆయన ఎందుకు కొన్నారు? అని ప్రశ్నించారు. త్వరలోనే నలుగురు లేదా ఐదుగురు ప్రముఖ నేతల గుట్టు బయటపెడతానని ఆయన అన్నారు.

## 470 మంది పరిశీలకులు

**న్యూఢిల్లీ:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారంనాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిషాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు. ఎన్నికల పరిశీలకులు బీహార్‌లోని నియోజకవర్గాలతో పాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్) ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), దంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో మోహరిస్తారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికిప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది. రాజ్యాంగంలోని 324వ నిబంధన, ప్రజా ప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 20బి కింద తమకు లభించిన ప్లీనరీ పవర్స్‌తో పరిశీలకులను నియమించినట్టు ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ ఈసీ పర్యవేక్షణ, క్రమశిక్షణ కింద వీరు పనిచేస్తారని వివరించింది.

## మళ్లీ భారీ ఎన్‌కౌంటర్..

**రాయపూర్ :** ఛత్తీస్‌గఢ్ – ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్ జిల్లా దుమార్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి ఆదివారం భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా దళాలపైకి కాల్పులు ప్రారంభించారు. ఈ వెంటనే భద్రతా దళాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో ఇరు వైపులా హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొన్ని గంటల తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు ముందుకు వెళ్లాయి. ఈ కాల్పులు జరిగిన ప్రాంతంలో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని స్వాధీనం చేసుకున్నాయి. అలాగే ఈ సంఘటన స్థలంలో కొన్ని ఆయుధాలను సైతం భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ తర్వాత ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం కుంబింగ్ ఆపరేషన్‌ను భద్రతా దళాలు చేపట్టాయి. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా మావోయిస్టుల ఏరివేతకు చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి. దీంతో మావోయిస్టుల్లో పలువురు అగ్రనేతలు సైతం వివిధ సమయాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నెలకొరిగారు. అలాగే వందల మంది మావోయిస్టులు మరణించారు. ఇక పలువురు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు 71 మంది మావోయిస్టులు.. ఒకే సారి రాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రం మహారాష్ట్ర, జార?ండ్‌లలో సైతం అడపాదడపా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్న విషయం విదితమే.

# మా లక్ష్యం ఇదే..

-మొదటిపేజీ తరువాయి

అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ వచ్చాయని గుర్తుచేశారు. గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పుకొచ్చారు. ఇంకెన్నాళ్లు విదేశాల గురించి మాట్లాడుకుంటాం..? అని ప్రశ్నించారు. పదేళ్ల సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



### నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి

'మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడు. ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగింది. గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత అనుభవాలు పునాది కావాలి. భూముల విలువ నాకు తెలుసు. నేను ఎవరికీ అన్యాయం చేయను. చిన్న చిన్న సమస్యలుంటే పరిష్కరించుకుందాం. ఫ్యూచర్ సిటీకి స్థానికులు సహకరించాలి. ఇంకెన్నాళ్లు న్యూయార్క్, టోక్యో నగరాలంటూ మాట్లాడుకుందాం. ఎందుకు మనమే ఫ్యూచర్ సిటీ నిర్మించుకోవద్దు. నాకు పదేళ్లు అవకాశం ఇవ్వండి. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చేస్తాం. బుల్లెట్ రైలు వచ్చేలా కేంద్రాన్ని ఒప్పించాం. ఫ్యూచర్ సిటీ మన కోసం కాదు.. భవిష్యత్తు తరాల కోసం అని సీఎం రేవంత్ అన్నారు.

### మా లక్ష్యం ఇదే..

'రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా. రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తాం. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తాం. ప్రపంచంలో ఎవరూ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడుతా. ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తా. సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఇక్కడ పది ఎకరాలు కేటాయించాలని మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబుకు సూచన చేస్తున్నాను. 2026 డిసెంబర్‌లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ నుంచి బందరుపోర్ట్ వరకు అమరావతి మీదుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సీఎం రోడ్డు మంజూరు చేయించారు. ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూరు వరకు రోడ్డు నిర్మాణం చేయనున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి అభివృద్ధి పనులు ఫ్యూచర్ సిటీ లో జరగనున్నాయి. భవిష్యత్ లో ఫ్యూచర్ సిటీ ప్రపంచానికి తలమానికం కానుంది. రేవంత్ రెడ్డి సంకల్పం త్వరితగతిన పూర్తికావాలని కోరుకుంటున్నా అని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేసుకున్నాం. ప్రణాళిక బద్ధమైన నగరంగా చండీఘడ్ నిర్మించారు. అదే తరహాలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేస్తున్నాం. వాణిజ్యం, వ్యాపారం చేసే వారికి అనుకూలంగా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నాం. స్పోర్ట్స్ క్యాపిటల్ చేసే విధంగా క్రీడా విశ్వవిద్యాలయం అందేలా చర్యలు చేపడతాం. జీరో పోల్యూటెడ్ ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం. భారత్ ఫ్యూచర్ సిటీ గా రూపుదిద్దడానికి స్థానికులు భాగస్వాములు కావాలని కోరుతున్నా అని ప్రసం గించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మళ్లీ సస్పెన్స్!




-మొదటిపేజీ తరువాయి

సైతం ఎన్నికల నిర్వహణకు ఉవ్విళ్లూరుతోంది. ఏ క్షణంలోనైనా ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందన్న సంకేతాలిస్తోంది. ఇలా లోకల్ వార్‌పై రోజుకో అప్‌డేట్ వస్తుండగా ఉన్నట్టుండి బిగ్ ట్విస్ట్ వచ్చి పడింది. ప్రభుత్వ జీవోను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించిన తీరు చర్చనీయాంశమైంది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఎలా ఇస్తారు..? 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదన్న విషయం తెలియదా..? అంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టులో మరోసారి సవాల్ చేశారు రెడ్డి జాగృతి మాధవరెడ్డి. జీవోను రద్దు చేయాల్సిందేనంటూ ఆయన తరుపు లాయర్ వాదనలు వాదించారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మూడు తీర్పులనూ హైకోర్టులో ప్రస్తావించారు. ఇటు ప్రభుత్వ తరుపున వాదనలు వినిపించిన అడ్వకేట్ జనరల్.. బీసీలకు న్యాయం చేసేందుకే జీవో ఇచ్చామని కోర్టుకు తెలిపారు. రిజర్వేషన్లపై గతంలో పలు కోర్టుల నిర్ణయాలను హైకోర్టులో ప్రస్తావించారు. వెకేషన్ బెంచ్ కాకుండా రెగ్యులర్ బెంచ్‌లో విచారించాలని కోర్టును కోరారు ఏజీ. సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిందన్న విషయాన్ని లేవనెత్తారు. ఇక ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఉన్నప్పుడు జీవో ఇవ్వడం సరికాదంది. అవసరమైతే మరో 2, 3నెలల సమయం కోరుతూ అఫిడవిట్ వేసుకోవాలని సలహా ఇచ్చింది. దీనిపై స్పందించిన ఏజీ ప్రభుత్వ నిర్ణయానికి రెండ్రోజుల సమయం కావాలన్నారు. అలాగే నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఈసీని హైకోర్టు అడ్గగా ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని ఈసీ రిప్లై ఇచ్చింది. ఒకవేళ నోటిఫికేషన్ వచ్చినా విచారిస్తామని స్పష్టం చేసింది న్యాయస్థానం. మొన్నటిదాకా ఇదిగో నోటిఫికేషన్ అదిగో నోటిఫికేషన్ అంటూ ప్రచారం జరిగింది. ఇప్పుడేమో కావాలంటే ఎన్నికలు వాయిదా వేసుకోవచ్చని హైకోర్టు సలహా ఇస్తోంది. అంతేకాదు ప్రభుత్వ నిర్ణయానికి రెండ్రోజుల సమయాన్ని కేటాయించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలపై సస్పెన్స్ నెలకొంది. మరి ప్రభుత్వం ఏం చేయబోతోంది? ఈసీ ఎలా ముందుకెళ్లనుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లి

**దేశంలో రెండో గ్రామం**

**దక్షిణ భారత దేశంలో మొదటి గ్రామం**



సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి గుర్తింపు పొందనుంది. నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలో అచ్చంపేట నియోజక వర్గం పరిధిలో కొండారెడ్డిపల్లి గ్రామం ఉంది. దేశంలో రెండో గ్రామంగా, దక్షిణ భారతదేశంలో మొదటి గ్రామంగా తీర్చిదిద్దుటకు చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. %ు+ =జుణజూ% ద్వారా రూ 10.53 కోట్లతో 514 ఇండ్లతో , పాటు 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రతి ఇంటికి 3 %ఖఔ% స్థాపిత సామర్థ్యంతో 480 ఇండ్లకు సౌర విద్యుత్ వసతిని కల్పించారు. అలాగే 60 %ఖఔ% సామర్థ్యం కలిగిన 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ పరికరాలు బిగించారు. మొత్తం సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 1,500 %ఖఔ% ఉన్నది. మట్టి గోడలతో ఉన్న 34 ఇండ్ల కుటుంబాలు కూడా సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయి. ఈ కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే, ఇండ్ల పైన సౌర విద్యుత్ పరికరాలు బిగించనున్నట్లు %ు+ =జుణజూ% ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మేనేజర్ కె. మనోహర్ రెడ్డి తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామం సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 10.53 కోట్లు . అందులో రూ.7.96 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు కేటాయించారు. సౌర విద్యుత్ కు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.3.56 కోట్లు , %వీ/ం ్రాతీవఎఅవతీ జుఅవతీస్త్రఅవం% కంపెనీ నుండి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) నిధుల నుండి రూ 4.092 కోట్లు భరించారు. మరో రూ 2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేశారు. ప్రతి ఇంటి నుండి నెలకు 360 యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.(ప్రతి %ఖఔ% కు 120 యూనిట్స్ అవుతుంది) ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను , ఇంటి వినియోగానికి పోగా,మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశారు. గ్రిడ్ కు పంపే విద్యుత్ యూనిట్ కు రూ 5.25 చొప్పున చెల్లించుటకు లబ్దిదారులతో విద్యుత్ పంపిణీ సంస్థ ఒప్పందం చేసుకున్నది. సెప్టెంబర్ నెలలో విద్యుత్ గ్రిడ్ కు గ్రామం మొత్తం నుండి సుమారు ఒక లక్ష యూనిట్స్ విద్యుత్ ఎగుమతి అయింది. తద్వారా రూ 5 లక్షలు ఆదాయాన్ని గ్రామస్తులు ఒక నెలలోనే ఆర్జించారు.

## కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే

-మొదటిపేజీ తరువాయి

రుణమాఫీ చేస్తా.. ఉరికి ఉరికి తెచ్చుకోండి అన్నాడు. కానీ ఇంత వరకు పూర్తిస్థాయిలో కాలేదు రుణమాఫీ. ఆరు గ్యారెంటీలు అన్నాడు.. ఎన్నో కథలు చెప్పిండు.. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పొంకనాలు కొట్టిండు.. అఖరికి కొండారెడ్డి పల్లెలో కూడా పెన్షన్లు రాలేదు. అత్తకు 4 వేలు, కోడలికి 2,300 ఇవ్వలేదు. 2 వేల పెన్షన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు. 18 ఏండ్లు నిండిన వారికి నెలకు రెండున్నర వేలు ఇస్తా అన్నాడు. ఇవ్వలేదు. అందుకే ఆయనను గుంట నక్క అనాల్సి వచ్చిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులు పంచారు.. అందుకే అచ్చంపేటలో కాంగ్రెస్ బాకీ కార్డు పంచబోతున్నాం. ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం కింద ఒక్కొక్కరికి 55 వేలు బాకీ, కల్యాణలక్ష్మి కింద కేసీఆర్ లక్ష రూపాయాలు ఇస్తున్నడు.. నేను దాని మీదకెళ్లి తులం బంగారం ఇస్తా అన్నాడు.. ఇప్పటి వరకు 8 లక్షల పెళ్లిల్లు అయ్యాయి. మరి 8 లక్షల తులాల బంగారం అడుగుదాం. వికలాంగుల పెన్షన్ల కింద ఒక్కొక్కరికి 44 వేలు బాకీ ఉన్నాడు. ఈ బాకీ కార్డు గ్రామగ్రామానికి గడప గడపకు పోవాలి.. ఈ బాకీ కార్డే బ్రహ్మాస్త్రం కావాలి. ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు నిలదీయాలి కాంగ్రెసోళ్లను. ఓటుకు ఎంతిస్తే అంత తీసుకోండి.. బాకీ కార్డు ముందర పెట్టి నిలదీయండి అని కేటీఆర్ సూచించారు.

### కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే

కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే.. తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్, బీజేపీల జాయింట్ వెంచర్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇద్దరూ కలిసే తెలంగాణను బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జనగర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకుంటే.. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం కొత్త నవోదయ స్కూల్ ఇవ్వలేదు. నాగర్‌కర్నూల్ జిల్లాకు నవోదయ స్కూల్ రాలేదు. కాంగ్రెస్, బీజేపీ 12 ఏండ్లుగా సతాయిస్తు వస్తున్నాయి. ఒక గుడికి పైసలు ఇవ్వలేదు.. ఒక బడికి పైసలు ఇవ్వలేదు. కాంగ్రెస్ బీజేపీ దొందూ దొందే.. ఇద్దరూ కలిసి తెలంగాణను బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా మనల్ని ఎదుర్కోలేకనే కేసీఆర్‌ను అప్రతిష్టపాలు చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇద్దరు కలిసి ఉన్నారని ఎందుకు అంటున్నానంటే.. కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్స్ జరిగాయి ఏడాది క్రితం. ఇంట్లోకి మెషీన్లు పోతున్నాయి.. గుట్టలు గుట్టలుగా పైసలు ఉన్నాయని వార్తలు వచ్చాయి.. ఏడాది అయినా మంత్రి, ఈడీ నోరు విప్పడం లేదు. కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా మాట్లాడం లేదు. ఇద్దరు కలిసిమెలిసి అండర్ స్టాండింగ్‌లో పని చేసుకుంటున్నారు. అందుకే గుర్తు పెట్టుకోండి. ఇక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నడుపుతున్న ప్రభుత్వం తప్ప ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాబట్టి రెండు పార్టీలను బొందపెట్టేందుకు అచ్చంపేటలోనే బ్రహ్మాండమైన అవకాశం ఉంది.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు సత్తా చూపిస్తారని ఆశిస్తున్నాను అని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## తెలంగాణ గ్రూప్-2 ఫలితాలు విడుదల

-మొదటిపేజీ తరువాయి

4.శ్రీలత, 5.స్నేహ నిలిచారు.

గ్రూప్-2 సర్వీసులకు సంబంధించి 18 కేటగిరీల్లో 783 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ జారీ చేసింది. 2023 జనవరి 18నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు... దాదాపు నెలరోజుల పాటు ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించింది. 5,51,855 మంది దరఖాస్తు చేసుకోగా పరీక్షలు దాదాపు మూడుసార్లు వాయిదా పడ్డాయి. చివరకు గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో.. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏర్పాటు చేసిన 1,368 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించింది. ఆ పరీక్షా ఫలితాలు కొద్ది సేపటి క్రితం విడుదలయ్యాయి.

## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు

-మొదటిపేజీ తరువాయి

ప్రభాకర్ ఇవాళ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలని, అక్కడ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలతో పాటు ఉన్నతాధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ.. 97 డిపోలు 340 బస్ స్టేషన్లు సమన్వయం చేసుకొని ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు. దసరా నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపుతున్నట్లు మంత్రి దృష్టికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ శనివారం నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచామని అధికారులు వివరించారు.

## దసరా రద్దీ.. కిటకిటలాడుతున్న బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు



**హైదరాబాద్:** బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో ప్రధాన బస్టాండ్లు అన్నీ రద్దీగా మారాయి. ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. మరోపక్క సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దక్షిణ మధ్య రైల్వే 2వేలకు పైగా ప్రత్యేక రైళ్లను, టీజీఎస్ఆర్టీసీ 7,754 ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. అయినప్పటికీ... ఏమాత్రం సరిపోవడంలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్‌తో పాటు ప్రధాన బస్టాప్‌లు కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్ నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు వెళ్లే బస్సులు అత్యంత రద్దీగా మారిపోయాయి. జేబీఎస్ బస్టాండ్‌లో బస్సుల కోసం ప్రయాణికులు పరుగులు తీస్తున్నారు. ప్రత్యేక బస్సుల్లో అదనంగా 50 శాతం వరకు అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు యాజమాన్యం స్పష్టం చేసింది. దసరా, దీపావళి పండుగల సందర్భంగా రైలు ప్రయాణాలు భారీగా పెరిగాయి. వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి నిమిత్తం రాష్ట్రానికి వచ్చిన వాళ్లు...పండుగలను జరుపుకొనేందుకు సొంతూళ్లకు వెళ్తున్నారు. దీంతో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, లింగంపల్లి రైల్వే స్టేషన్లు రద్దీగా మారిపోయాయి. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే 2 వేలకు పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

# ప్రాణాంతకం జలభీతి వ్యాధి

ర్యాబీస్ అనేది ఒక వైరస్ వల్ల సంభవించే ఒక వ్యాధి, ఇది వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ద్వారా వ్యాపిస్తుంది. ర్యాబీస్ వ్యాధిని వ్యాపింపజేయు అనేక వాహకాలు ఉన్నాయి. ఎక్కువ గా కుక్కలు మరియు గబ్బిలా లు. వైరస్ ఒక కాటు ద్వారా లేదా వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ఒక గాయం కలిగిన చోట తాకినా సంక్రమిం చ వచ్చు. ఒకసారి సంక్రమించి నప్పుడు, వైరస్ శరీరంలో ప్రవేశిస్తుంది మరియు నాడీ వ్యవస్థపై దాడి చేసి కోమాకు దారి తీస్తుంది మరియు సరియైన చికిత్స చేయకపోతే చివరకు మరణానికి దారి తీస్తుంది. ర్యాబీస్‌లో రెండు రకాల ఉన్నాయి -అధిక కోపం మరియు పక్షవాతం. ర్యాబీస్ యొక్క ప్రధాన లక్షణాలు కాంతి కి తట్టుకోలేక పోవడం, నొప్పి, కండరాల స్పందనలు, చొంగ కార్చడం (అధిక - లాలాజలం, నీటిని చూసి భయపడటం. వ్యాధి యొక్క తదుపరి దశలలో, పక్షవాతం, కోమా సాధారణంగా సంభవిస్తాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో రాబిస్ ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా మిగిలి పోయింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 18 నిర్లక్ష్యం చేసిన ఉష్ణమండల వ్యాధులలో ఇది ఒకటిగా జాబితా చేయబడింది. రాబిస్ దాదాపు ఎల్లప్పుడూ ప్రాణాంతకం. ఇది ఏదైనా వ్యాధి యొక్క అత్యధిక మరణాల రేటులో ఒకటి. ఏదేమైనా, రాబిస్ 100% నివారించ దగినది. క్రూరమైన కుక్క కాటు వలన సంభవించే మానవ మరణాల లో 99% పైగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరుగుతున్నాయి. రాబిస్ గురించి ప్రపంచ అవగాహన పెంచడానికి, ప్రమాదంలో ఉన్న వర్గాలలో వ్యాధిని ఎలా నివారించాలో సమాచారం అందించడానికి మరియు రాబిస్ నియంత్రణలో పెరిగిన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి 2007 లో ప్రపంచ రాబిస్ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. ఇది ఏటా సెప్టెంబర్ 28 న జరుగుతుంది. అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థలు, విద్యావేత్తలు, ఎన్జిఓలు మరియు వ్యాక్సిన్ తయారీదారుల నెట్వర్క్ 2011 లో చేసిన సమీక్షలో రాబిస్ నివారణకు సహాయ పడటా నికి, ప్రమాదకర వర్గాలను లక్ష్యంగా చేసుకుని, జంతు ఆరోగ్య కార్యకర్తలు, ప్రజారోగ్య అభ్యాసకులు, ప్రభుత్వాలు, ముఖ్య అభిప్రాయ నాయకులు ప్రపంచ రాబిస్ దినోత్సవాన్ని ఉపయోగకరమైన సాధనంగా గుర్తించారు. మొదటి రాబిస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ రసాయన శాస్త్రవేత్త మరియు మైక్రోబయాలజిస్ట్ లూయిస్ పాశ్చర్ మరణించిన సందర్భాన్ని సెప్టెంబర్ 28 కూడా సూచిస్తుంది. 59,000 మంది ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా వ్యాధి మరణి స్తున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ , యునై టెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ (యుఎస్డిఎ)తో సహా ప్రధాన ఆరోగ్య సంస్థలు, ప్రపం చ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యాని మల్ హెల్త్, ఐక్యరాజ్య సమితి యొక్క ఆహార మరియు వ్యవసాయ సంస్థ, 2030 నాటికి కుక్కల ద్వారా వ్యాపించే రాబిస్ నుండి మానవ మరణాలను తొలగిస్తా మని ప్రతిజ్ఞ చేశారు. రేబీస్ ను పిచ్చికుక్క వ్యాధి, జలభీతి వ్యాధి అని కూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువుల నుండి జంతువులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఉదాహరణకు కుక్కలు, నక్కలు, తోడేళ్లు, పిల్లులు, ఎలుగు బంట్లు, కోతులు, తదితర కార్నివరస్ తదితర జబ్బుతో ఉన్న జంతువు మనిషికి కరిచినచో ఈ వ్యాధి మనుషులలో వ్యాప్తి చెందును. జంతువులలో నైనా, మనుషులలో నైనా ఈ వ్యాధి కనిపిస్తే చని పోవడము తప్ప మందులేదు. పిచ్చికుక్క కరిచిన వెంటనే



టీకాలు (వ్యాక్షిన్) వేసుకుంటే ప్రమాదమేమీ ఉండదు. నూటికి నూరుపాళ్లు సురక్షితము.రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో 'ఎన్-సెఫలైటిస్' అనే ఇన్ఫ్లమేషన్ లక్షణాలను కలుగజే యును. మిగతా ఏ వైరస్ వ్యాధి వలనైనా ఈ ఎన్-సెఫలైటిస్ లక్షణాలు కనిపించ వచ్చును. హెర్పీస్ వైరస్, ఎంటిరో వైరస్, ఆర్బో వైరస్, ముఖ్యముగా హెర్పెస్ సింప్లెక్ష్ టైప్ 1, వేరిసెల్లా జోస్టర్, మొదలగునవి. కొన్ని లేబొరేటరీ పరీక్షల వలన తేడాను కనిపెట్టాలి. ఏ క్షీరదమైనా, మానవులతో కలిపి ఈ వ్యాధికి గురి కావచ్చును. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషులను కరడం వలన ఒకరి నుండి ఇంకొకరికి ఈ వ్యాధి వ్యాపిం చును. కొన్ని సమయాలలో గాలిలో ఈ వైరస్ ఎగిరి వ్యాపించే అవకాశమూ ఉంది. గబ్బిలాలు కరడం ద్వారానే ఈ జబ్బు సోకే అవకాశము చాలా ఎక్కువ. మనుషుల నుండి మనుషులకు కరుచుట వలన, కొంతమేరకు చర్మం లేదా కార్నియా ట్రాన్స్ - ప్లాంటేషన్, ముద్దుల వలన వ్యాపించే అవకాశమూ ఉంది. జబ్బుతో బాధ పడుతున్న ఏ జంతువైనా మనుషులకు కరిస్తే రేబీస్-వైరస్ బాహ్య నాడీ మండలము ద్వారా కేంద్రనాడీ మండలం చేరి వ్యాధి లక్షణాలు కలుగ జేయును. ఇలా జరుగ డానికి పట్టే కాలము 9 రోజుల నుండి 90 రోజులలో జరుగును, దీనినే ఇంకుబేషన్ కాలము అంటాము. మన శరీరము పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశ ముంది. గాభరాగా ఉండడం, తికమక పడడం మితిమీరిన భయము, భయంకర మైన చూపు, తనదైన లోకములో విహరించ డం, నోటి వెంబడి లాలాజలం కారడం, గొంతు నొప్పి, ఏమీ మింగలేక పోవడం, నీటిని, ద్రావకాలను చూస్తే భయ పడడం. ఈ లక్షణాలు ముదిరి, గొంతు కండరాలు పెరాలసిస్ కి గురియై మనిషి ఏమీ తినలేక కోమాలోకి పోయి చని పోవును. జబ్బు లక్షణాలు కనిపించిన 2 నుండి 10 రోజులలో చని పోవును. ఒక వేళ అరుదుగా బ్రతికినా మెదడు దెబ్బతిని పిచ్చి వాడుగా బ్రతుకును. మనుషుల లోను, జంతువుల లోను ఈ వ్యాధి రాకుండా టీకా మందు వేసుకొని కాపాడు కోవచ్చు. 1885 లో లూయిస్ పాచ్చర్, ఇమిలె రౌక్స్ ఈ వాక్షిన్ ని కనుగొన్నారు. దీనిని ూ=ఎ(ూత్ఱ ఝఎఱం ఖఝఝఱఅవ) అంటాము. దీనిని మొదట 9 సంవత్సరాల బాలుని (జోసెఫ్ మైస్టర్) పై 1885 జూలై 06 లో ఉపయోగించారు. రేబిస్ వైరస్ క్రిములను జంతువుల (గొర్రె) మెదడు కణాలలో ప్రయోగ శాలలో పెంచి వాటిని నిర్జీవము చేసి శుద్ధిచేసి తగినటువంటి ద్రావకములో నిలువచేసి సుబ్కుటేనియస్ గా ఇంజక్షన్ చేస్తారు. ఈ పాత వాక్షిన్ వల్ల పోస్టు వాక్షినేషన్ ఎన్కెఫలైటిస్ అనే సీడు ఎఫక్ట్ ఊన్నందున రాను రాను హూమన్ డిప్లోయిడ్ సెల్ వాక్షిన్ 1967 లో తయారవడం మొదలైనది. తరువాత చిక్ ఎంబ్రియో, డక్ ఎంబ్రియో, ఆ తరువాత వెరో సెల్ కల్చర్ ద్వారా కోతి మూత్రపిండాల కణాల కల్చర్ ద్వార, పూరిఫైడ్ వెరోసెల్ రేబిస్ - వాక్షిన్ తయారవుతుంది. ఎక్కువగా పెంపుడు జంతువులతో గడిపే వారు, పశు వైద్యులకు, పశు వైద్య సిబ్బందికి, జంతు ప్రదర్శన శాలలో పనిచేసే వారికి రేబిస్ ఎక్కువగా వున్న ప్రదేశాలలో తిరిగేవారికి ఇవ్వాలి. వీరోసెల్ కల్చర్ వాక్షిన్ 1వ,7వ,14వ రోజులలో 3 వాక్షిన్లు తీసుకొని, ప్రతి సంవత్సరము 1 డోసు బూస్టర్ డొసుగా తీసుకోవాలి. ఇలా చేయడం వలన ఎటు వంటి ప్రమాదము ఉండదు. ఈ కుక్క కాటు (ఏ జంతువైనా సరే) మూడు రకాలు మైల్డ్, మోడరేట్, సివియర్. ఏది ఏమైనా కరిచిన చోట సబ్బుతో బాగా కడగాలి, యాంటిసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయ కూడదు, వేసితే వైరస్ క్రిములు కుట్లు లోపల ఉండిపోయి జబ్బు ఎక్కువ అవడానికి ఆస్కార ముంటుంది. రోజూ క్లీనింగ్ చేసుకోవడం మంచిది. సివియర్ కాటు అయితే గాయము చుట్టూ పాసివ్ వాక్షిన్ ఇంజక్షన్ చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టర్ సలహా మేరకు నొప్పిని తగ్గించే మాత్రలు వాడాలి.

# జ్ఞాన సంపన్నులు దివ్యాంగులు

ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ చివరి వారం, అనగా 22 నుంచి 28 సెప్టెంబర్ 2025 వరకు "అంతర్జాతీయ వినికిడా లోప దివ్యాంగుల వారం (ఇంటర్నేషనల్ వీక్ ఆఫ్ డెఫ్ పీపుల్)"ను పాటించడంతో పాటు సెప్టెంబర్ చివరి ఆదివారం, అనగా 28 సెప్టెంబర్ 2025 రోజు "అంతర్జాతీయ వినికిడి లోప దివ్యాంగుల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డెఫ్ పీపుల్స్ డే)" పాటించడం కూడా జరుగుతోంది. అంతర్జాతీయ వినికిడిలోప దివ్యాంగుల వారం-2025 ఇతివృత్తంగా "సంజ్ఞ భాషా హక్కులు లేకుండా చెవిటి వారికి మానవ హక్కులు సాధ్యపడవు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. దివ్యాంగుల్లో వినికిడి లోపం, చెవిటితనం, చెవుడు లేదా బధిర లక్షణాలను గుర్తించి ఆ వర్గాలకు మానవ హక్కుల కల్పనతో పాటు సంజ్ఞ భాషలను నేర్పడం విధిగా జరగాలని ప్రచారం నిర్వహించడం కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 466 మిలియన్ల అభాగ్యుల వినికిడిలోప సమస్యలతో బాధ పడుతున్నట్లు తేలింది. వినిడిలోప సమస్యలు అనుభవిస్తున్న వారిలో 34 మిలియన్ల పిల్లలు కూడా ఉండడం విచారకరం. వినికిడిలోప సమస్యల్లో 60 శాతం నివారించదగినవే. నేటి డిజిటల్ యుగంలో డిజే

# టారిఫ్ ఎఫెక్ట్... వేగంగా ఇండియా అడుగులు


భారత్‌పై టారిఫ్‌లతో ఒకవైపు.. ఇంకోవైపు హెచ్?1బీ వీసాల చార్జీల పెంపుతో విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పటికే టాటా కంపెనీ బిగ్ షాక్ ఇచ్చింది. 40 వేల బిలియన డాలర్ల డీల్ రద్దు చేసుకుంది. తాజాగా రియలన్స్ సంస్థ కూడా ట్రంప్‌కు షార్ ఇవ్వబోతోంది. రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్) భారతదేశంలో ఆహార ఉత్పత్తి రంగంలో భారీ పెట్టుబడులతో ముందడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా రూ.40 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇవీ భారత్‌ను మాన్యుఫాక్చరింగ్ రంగంలో కీలకంగా మారనున్నాయి. యువతకు ఉపాధి పెంచడంతోపాటు ఎగుమతులకూ అవకాశం ఉంటుంది.ఆర్‌సీపీఎల్ కర్నూల్‌లో ఏర్పాటు చేయనున్న ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ రాష్ట్రంలో ఆహార పరిశ్రమను బలోపేతం చేయనుంది. స్థానిక రైతులకు, చిన్న వ్యాపారులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించనుంది. ఈ యూనిట్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సమీకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి అనేక రంగాల్లో ఉపాధి కల్పన జరుగుతుంది. అంతేకాకుండా, రిలయన్స్ యొక్క ఈ పెట్టుబడి స్థానిక ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచే అవకాశం ఉంది.రిలయన్స్‌తోపాటు, ఎల్ఎంజీ, హిందుస్థాన్ కోకకోలా బెవరేజెస్, కంధారి గ్రూప్‌లు కూడా ఆంధ్రప్రదేశ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాల్లో రూ.27,760 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ సంయుక్త పెట్టుబడులు రాష్ట్రంలో ఆహార, పానీయరంగాల్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆహార పరిశ్రమలో ఒక కీలక కేంద్రంగా మారే సామర్థ్యం కనిపిస్తోంది.రిలయన్స్, ఇతర సంస్థల పెట్టుబడులు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడను న్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేయ నున్నాయి. కర్నూల్‌లో రిలయన్స్ యూనిట్ ఏర్పాటు వల్ల స్థానికంగా వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టించబడ తాయి. అదనంగా, ఈ ప్రాజెక్టులు రైతుల ఆదాయాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో గుర్తింపును తెచ్చిపెట్టడం వంటి ప్రయోజనాలను అందించనున్నాయి.మొత్తంగా ట్రంప్ ఆడుతున్న టారిఫ్ నాటకంలో భారత్ నిలబడేలా మోడీ ప్లాన్ చేస్తున్నాడు. దానికి అంబానీ కూడా పెట్టుబడులతో ముందుకొస్తున్నాడు. అమెరికా ఫుడ్ మ్యానూఫ్యాక్చరింగ్ కు చెక్ పెట్టేలా ఇండియాలోనే ఆ యూనిట్లను నెలకొల్పి మన వస్తువులను మనమే అమ్ముకొని అమెరికా వస్తువులకు చెక్ పెట్టి భారత ఆర్థికాభివృద్ధిని పడకుండా చూడడం.. నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

## హాజీపూర్‌లో నకిలీ నోట్ల కలకలం..




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,సెప్టెంబర్28(సూర్యరేఖ)** హాజీపూర్ మండలం గుడిపేటలో నకిలీ నోట్లు కలకలం రేపాయి.కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గుడిపేటలో నోట్ల మార్పిడికి పాల్పడ్డారు.దుండగులు నోట్ల మార్పిడి చేస్తున్న సమయంలో వారిపై అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకునేందుకు ప్రయత్నం చేసినప్పటికీ అక్కడి నుండి నకిలినోట్లు చెలామణి చేస్తున్న వ్యక్తులు పారిపోయినట్లు సమాచారం.పోలీసులు ఈ వ్యవహారంపై విచారణ జరుపుతున్నాట్లు తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల్లో మొదటి సారి ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించడంపై హర్షం..



**నారాయణఖేడ్,సెప్టెంబర్ 28(సూర్యరేఖ)** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టీ మండలం సిద్ధంగిర్గా గ్రామంలో 20 ఏళ్ల తర్వాత మొట్ట మొదటి సారి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ మహిళకు అవకాశం కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని కొండగిరి పండరి అంబేద్కర్ యువజన సంఘం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు లెక్చరర్ మాట్లాడుతూ...20 ఏళ్లుగా రిజర్వేషన్ కొరకు ఎదురుచూస్తుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ తీసుకొని కంగ్టీ మండలంలోని సిద్ధహంగీరగా గ్రామం ఎస్సీ మహిళ రిజర్వేషన్ కల్పించడం సంతోషం వ్యక్తం చేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ,మండల అభివృద్ధికి తోడ్పడతామని తెలియజేశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి,జహీరాబాద్ ఎంపీ సురేష్,లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న

**రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్, మోటివేషన్ స్పీకర్ ప్రకాష్**



**నారాయణఖేడ్,సెప్టెంబర్28(సూర్యరేఖ)**నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండలం చాప్ట ఖదీం గ్రామంలో పోలీస్ అధికారి బొంపల్లి జైపాల్ కుమారుని నామకరణ,ఉయ్యాల వేడుక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ వేడుకల్లో రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్,మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ పాల్గొని ఆ కుమారుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మైత్రి వైద్యనాథ్,మైత్రి రాజు,బొంపల్లి ప్రభాకర్,గడ్డం సురేష్,బొంపల్లి జరప్పా,బొంపల్లి నవీన్,రాజేందర్ ముద్ర,శీను,బొంపల్లి ప్రశాంత్,పాస్టర్ సీమోను, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించడంపై సంతోషం వ్యక్తం చేసిన

**రితిన్స్ అకాడమీ డైరెక్టర్,మోటివేషన్ స్పీకర్ ప్రకాష్**



**నారాయణఖేడ్,సెప్టెంబర్ 28(సూర్యరేఖ)** నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండలం చాప్టఖదీం గ్రామంలో మొట్టమొదటి సారి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ జనరల్ రిజర్వేషన్ కల్పించినందుకు రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నో సంవత్సరాల నుండి ఎస్సీ రిజర్వేషన్ కొరకు ఎదురు చూస్తుండగా ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని చాప్టఖదీం గ్రామంకి ఎస్సీ జనరల్ రిజర్వేషన్ కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో మంచి నాయకుని ఎన్నుకొని గ్రామ, మండల అభివృద్ధికి తోడ్పడతామని తెలియజేశారు. రిజర్వేషన్ కు సహకరించిన నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్,లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా యువత పోరాడాలి

**యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలి..**
**రాష్ట్ర వ్యాప్తంగా భగత్ సింగ్ భవనాలు ఏర్పాటు చేయాలి..**



**బెల్లంపల్లి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలని ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు.బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్ వద్ద భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో పూలమాలలు వేసి 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆయన భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి చిన్నవయసులోనే రాజ్ గురు,సుఖ్ దేవ్,లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి ఉరిని ముద్దాడిన విప్లవ సింహం,యువతకు చిరస్మరణీయ స్ఫూర్తి భగత్ సింగ్ అని గుర్తుచేశారు.ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావం పూరించిందని, యువతను మేల్కొలిపిందని,అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతులను చేసిందని పేర్కొన్నారు.అమరుల త్యాగఫలితంగా స్వాతంత్ర్యం వచ్చినా వారి కలలు ఇంకా నెరవేరలేదని తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని పేదరికం దోపిడి ఇంకా కొనసాగుతోందని విమర్శించారు. విద్య వైద్యం ఉద్యోగం,గిట్టుబాటు ధరలు భూమిలాంటి ప్రాథమిక హక్కులు ప్రజలకు అందకపోవడం మహిళల భద్రత కరువవడం, రైతులు-కూలీలు అగాధంలో కూరుకుపోవడం ప్రభుత్వాల అవినీతి, ప్రజావ్యతిరేక పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.భగత్ సింగ్ చూపిన దారిలో నడిచి యువత పిడికిలెత్తి ఈదోపిడి పాలనకు చరమగీతం పాడాలని,జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి,ఎఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్,పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,తోగరి రాహుల్,సంజయ్,సునీత్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో కుక్కల బెడదపై ప్రజల ఆందోళన





**బెల్లంపల్లి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** బతుకమ్మ,దసరా పండగల నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణంలో బజార్ల ఏరియాలో కుక్కల సంచారం ప్రజలను భయపెడుతోంది.కొత్తగా వస్తున్న గ్రామాల ప్రజలపై కూడా కుక్కలు దాడి చేయడం వల్ల భయం మరింత పెరిగింది.దీంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు తమ బాల్యంలో ఆడుకోవాల్సిన ఆటలు ఆడుకోలేకపోతున్నారు. బడికి వెళ్లాలన్నా భయపడుతున్నారు.ఈ సమస్య మొత్తం బెల్లంపల్లిలోనే ఉందని,కుక్కలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కల విషయంలో ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ చర్యలు తీసుకోవాలని ప్రజలు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## బెల్లంపల్లి కార్మికుల ఆశాజ్యోతి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి..



**బెల్లంపల్లి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీలోని ప్లంబర్ డిపార్ట్మెంట్ కార్మికుల స్కిల్ వేతనం సమస్యపై నక్కకృష్ణ సహకార్మికుల తో కలిసి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ముందు తమ బాధను విన్నవించగా, ఆయన వెంటనే స్పందించారు.కార్మికుల సమస్యను కలెక్టర్‌తో నేరుగా చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కార్మికుల చిన్న సమస్యకైనా వెంటనే స్పందించి పరిష్కారం చూపించే మహానేత గడ్డం వినోద్ ఈ తరంలో బీద బలహీన వర్గాలకు ఆశాజ్యోతి,అండదండలు అందించే నిజమైన ఫ్యామిలీ అని ప్లంబర్ డిపార్ట్మెంట్ కార్మికులు తెలిపారు.ప్రజల పక్షాన నిలబడి ప్రతి సమస్యకు అండగా నిలుస్తూ బెల్లంపల్లిలో ప్రజానాయకుడిగా వెలుగొందు తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పేరు మళ్లీ మరొకసారి ప్రజల్లో మార్మోగింది.

# హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం మూసీ నది ప్రక్షాళన తప్పనిసరి

**మూసీ ప్రక్షాళనకు అందరూ అండగా నిలవాలి రాజమ్మద్..**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం మూసీ నది ప్రక్షాళన తప్పనిసరి చర్య తీసుకోవలసినదేనని దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రాజమ్మద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నగరం వరద ముప్పుతో ఘోర పరిస్థితులను ఎదుర్కొంతుందని అన్నారు.అక్రమ నిర్మాణాలు,కాలువల పూడికలు తీయకపోవడం, చెరువులు కబ్జాలకు గురికావడం వల్ల నగరానికి ప్రమాదకరంగా మారిందన్నారు.ముఖ్యంగా మూసీ నది పరివాహక ప్రాంతంలోని ఆక్రమణల వల్లే వేలాది కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని,మూడు దశాబ్దాల తర్వాత ఇంతటి భీకర వరద నగరాన్ని అతలాకుతలం చేసిందన్నారు.ఈ పరిస్థితిని పునరావృతం కాకుండా నిరోధించాలంటే మూసీ ప్రక్షాళన తప్పనిసరి అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపుతో హైడ్రాను రంగంలోకి దింపి దురాక్రమణలపై చర్యలు మొదలుపెట్టారని అభినందిస్తూ,కొంతమందికి ఇబ్బందులు కలిగినా



నగర భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం చారిత్రకంగా నిలుస్తుందని తెలిపారు. వాతావరణ మార్పుల కారణంగా భవిష్యత్తులో మరింత వర్షపాతం ఉండే అవకాశముందని నిపుణులు చెబుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ఏకగ్రీవంగా మూసీ ప్రక్షాళనకు అండగా నిలవాలని మహమ్మద్ రాజమ్మద్ పిలుపునిచ్చారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి..

**కైలాస్ శ్రీనివాసరావు.**



**కామారెడ్డి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జేపీఎన్ కూడలిలో శాస్త్రీయ ఆదర్శ సంఘం వ్యవస్థాపకులు కైలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 2000 మందికి అన్నదానం చేశారు.దుర్గామాత ఆశీస్సులతో కామారెడ్డి జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమంలో శాస్త్రి ఆదర్శ సంఘం వ్యవస్థాపకులు,మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు పెన్సిల్ వారు శ్రీకాంత్ తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ ప్రజలకు దసరా కానుకగా..

**అభివృద్ధి పనులకు రూ.2.78 కోట్ల నిధులు మంజూరు..**
**సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి**




**ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ ప్రజలకు దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డివిజన్ అభివృద్ధికి పనులకు రూ. 2.78 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. కావేరీనగర్ కాలనీలో కాలువ లైన్ పునరుద్ధరణ పనులకు రూ.39.70లక్షలు సాయి బాబాకాలనీ డ్రైనేజీ లైన్ పునరుద్ధరణ పనులకు రూ.19.37 లక్షలు,శేషసాయినగర్,ఈగిల్ రెసిడెన్సీ మార్గంలో డ్రైనేజీ లైన్ పునరుద్ధరణ పనులకు రూ. 63.80 లక్షలు మంజూరు,భరత్ నగర్ నుండి శ్రీరామ కాలనీ వరకు డ్రైనేజీ లైన్ పునరుద్ధరణకు రూ. 32.10 లక్షలు,శాంతినగర్ కాలనీ నుండి సత్యనగర్ కాలనీ వరకు డ్రైనేజీ లైన్ పునరుద్ధరణకు రూ. 38.00 లక్షలు,స్వరూప్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.85 లక్షల నిధులు మంజూరు అయినట్లు కార్పోరేటర్ వివరించారు. ఉప్పల్ డివిజన్ ప్రజలకు దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రికి ఉప్పల్ డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయా ప్రాంతాలు త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు.

## కార్వాన్ మర్చెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక పూజలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 28 (సూర్యరేఖ)** కార్వాన్ ధార్మిక్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో కార్వాన్ లో ఏర్పాటు చేసిన మాతా వైష్ణవి దేవి అమ్మవారికి కార్వాన్ మర్చెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవర చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి గోదా లక్ష్మీకాంత్ యాదవ్ బృందం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ మర్చెంట్స్ అసోసియేషన్ పాలకవర్గం శ్రీనివాస్ నాయి,రాజేష్ పాండ్యా,మురళీకృష్ణగౌడ్,సన్నీ భాయ్,రవిగులేకర్,రాధాకృష్ణ,అద్దెట్ల ప్రేమ్ కుమార్,నవనీత్,కృష్ణ గుప్తా,వెంకటేష్,జై.సింగ్,కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## మాచారెడ్డి మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు..

**నౌసిలాల్ నాయక్**



**కామారెడ్డి సెప్టెంబర్28(సూర్యరేఖ)** సద్దుల బతుకమ్మ సందర్భంగా మాచారెడ్డి మండల ప్రజలకు మాచారెడ్డి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసీలాల్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.సద్దుల బతుకమ్మ పండుగను ప్రజలందరూ వేడుకగా ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు

# స్థానిక ఎన్నికల్లో పట్టు బిగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ

**అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న బీఆర్ఎస్..**

**కొల్చారం,సెప్టెంబర్28(సూర్యరేఖ)**గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎలక్షన్లో కొల్చారం మండలంలో బీఆర్ఎస్ పార్టీ కొన్ని గ్రామాలలో డిపాజిట్ కోల్పోయిన విషయం అందరికీ తెలిసిందే.. స్థానిక ఎన్నికల కోసం చాప కింద నీరుల బీఆర్ఎస్ పార్టీ పుంజుకుంటుంది. ఏదేమైనప్పటికీ స్థానిక ఎన్నికల్లో కొల్చారం మండలంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని కొల్చారం మండలంకు చెందిన కొంతమంది బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు "సూర్యరేఖ"తో అభిప్రాయాలను వ్యక్తం చేశారు.కొల్చారం మండలంలో ఉన్న 21 గ్రామ పంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను ఆరు నెలల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందని,రైతులకు కన్నీళ్లలో రక్తపు నీళ్లు వచ్చేలా రైతులను






హరిగోశ పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు.రైతులు యూరియా కోసం నాన్న కష్టాలు పడ్డ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెత్తి చూడడం లేదని,వివిధ గ్రామాల రైతుల మండిపడ్డారు. ఇస్థానిక ఎన్నికల్లో కొల్చారం జెడ్పిటిసి ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకుంటామని, అదేవిధంగా 21గ్రామ పంచాయతీలలో సర్పంచ్, అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నంలో కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కష్టపడి పని చేయడం జరుగుతుందని తెలిపారు.

# తెలంగాణ గల్ఫ్ ఫోరం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**కామారెడ్డి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** తెలంగాణ గర్ల్ఫ్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సంస్కృతి శాఖ చైర్పర్సన్ గద్దర్ వెన్నెల హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...సప్త సముద్రాలు దాటే ఇతర దేశానికి వచ్చి నివసిస్తున్న కూడా తెలంగాణ సంప్రదాయాలను పాటిస్తుండడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు.బతుకమ్మ ఖ్యాతి కండతరాలు దాటడం తెలంగాణ సాంస్కృతికి ఎంతో గర్వకారులమని తెలిపారు. బతుకమ్మ,బోనాలతో పాటు ఇతర తెలంగాణ పండుగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఆమె వివరించారు. తెలంగాణ సంస్కృతిని పరిరక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక చర్యలు తీసుకుంటున్నారని,బతుకమ్మ వంటి పండగల కోసం ప్రత్యేక నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. ప్రాచీన సాంస్కృతికి తెలంగాణ నిలయమని,



అందులో నుంచి పుట్టుకొచ్చిన బతుకమ్మ వంటి వేడుకలకు తెలంగాణకు ప్రత్యేకమని ఆమె తెలిపారు.ఈ బతుకమ్మ సంబరాల్లో తెలంగాణ గల్ఫ్ ఫోరం ఫౌండర్ అధ్యక్షులు ఆకుల సురేందర్ ఎన్నారై బోర్డు మెంబర్ పెద్ద సత్యంగౌడ్ అల్లరిష గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ కాంగ్రెస్ దుబాయ్ ఇన్చార్జి బాలరాజ్ గౌడ్ ఎల్ఎస్ పిఎంకె గ్రూప్ కంపెనీ చైర్మన్ రాధారపు సత్యం పలికింది గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ రామచంద్రారెడ్డి కళాకారులు బుర్ర సతీష్ గౌడ్ అష్టం గంగాధర్ తెలంగాణ గల్ఫ్ ఫోరం టీమెంబర్స్ తెలంగాణ బిజినెస్ ప్రతినిధులు వివిధ రంగాల్లో నిర్వహిస్తున్నటువంటి ప్రతి ఒక్కరూ మహిళలు వచ్చి బతుకమ్మ సంబరాలులో పాల్గొన్నారు.

## క్రేడా ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ

**కామారెడ్డి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మైసమ్మ తల్లి ఆలయం దగ్గర కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అండ్ ఏ జెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన ప్రసాదన్న వితరణ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమంలో అధ్యక్షులు ఘనగోన లక్ష్మీనరసగౌడ్ పాల్గొని భక్తులకు అన్నదాన ప్రసాదం వితరణ చేశారు. అనంతరం అధ్యక్షులు ఘనగోన లక్ష్మీనరసగౌడ్ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో కామారెడ్డి జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. కామారెడ్డి జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా



జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.


# చిలుకానగర్,ఉప్పల్ డివిజన్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ)**దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిలకనగర్ డివిజన్,శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,గణేష్ నగర్ కాలనీ,ఉప్పల్ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన మండపంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని,ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## నవభారత సంఘం వద్ద దుర్గామాతకు ప్రత్యేక పూజలు,అన్నదానం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ లోని ఇమంపురా నవభారత సంఘం కమ్యూనిటీ హాల్ లో నెలకొల్పిన శ్రీదుర్గా మాత అమ్మవారి మండపం వద్ద శనివారం రాత్రి జై మాతది యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ అతిధులుగా వాటర్ వర్క్స్ సేవరేజ్ బోర్డు వర్కింగ్ ప్రెసిడెంట్ జి.లక్ష్మినారాయణ, లు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మవారి దయ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నామన్నారు. అమ్మవారి కృప వల్ల ఈ సంవత్సరం మంచిగా వర్షాలు కురుస్తున్నాయన్నారు.నిర్వాహకులు కె. శ్రీకాంత్,ఎస్.సాగర్,లు మర్యాదపూర్వకంగా నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ వాటర్ వర్క్స్ సేవరేజ్ బోర్డు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.లక్ష్మినారాయణ, లను ఘనంగా శాలువా,పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైమాతది యూత్ ఫ్రెండ్స్,నవ భారత సంఘం ప్రతినిధులు డి.సంతోష్ కుమార్ డి.లక్ష్మినారాయణ ఏ.గౌతమ్ సి.వరుణ్ తదితరులు పూజ,అన్నదాన కార్యక్రమంలో భారీసంఖ్యలో పాల్గొన్న మహిళలకు సేవలందించారు.

## మంత్రి జూపల్లి క్రిష్ణారావు చేతుల మీదుగా బెస్ట్ థీమ్ పార్క్ అవార్డును అందుకుంటున్న వైల్డ్ వాటర్ ప్రతినిధులు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని వైల్డ్ వాటర్ అమ్యూజ్మెంట్ థీంపార్క్ కు బెస్ట్ థీం పార్క్ అవార్డు దక్కింది.శిల్పారామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి జూపల్లి క్రిష్ణారావు చేతుల మీదుగా వైల్డ్ వాటర్ సంస్థ ప్రతినిధులు జీఎం.కుమార వేళం,సావానా మహాపాత్ర,సాయి కిరణ్,రాజ్ యాదవ్,ల బృందం బెస్ట్ థీంపార్క్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా కుమార వేళం ప్రతినిధుల బృందం మాట్లాడుతూ...పిల్లలతో పాటు పెద్దలు కూడా తమ అమ్యూజ్మెంట్ పార్క్ వల్ల ఎంతో ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని పొందుతారన్నారు.ప్రతి మనిషి తన నిత్య జీవితంలో ఎన్నో ఒత్తిడులకు గురవుతారని,తమ థీంపార్క్ న్, ను సందర్శించడంతో ఒత్తిడి తగ్గి నూతనోత్సాహం, నూతన ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగుతారని అన్నారు.వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడమే తమ సంస్థ లక్ష్యమని వైల్డ్ వాటర్స్ అండ్ అమ్యూజ్మెంట్ థీంపార్క్ సంస్థ జీఎం.కుమార వేళం పేర్కొన్నారు.తాము వినియోగదారులకు అందిస్తున్న సేవలకుగాను ప్రభుత్వం తమ సంస్థను గుర్తించి బెస్ట్ థీంపార్క్ అవార్డును అందించడం తమకు చాలా సంతోషంగానూ,గర్వంగా ఉందని ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు.

## బెల్లంపల్లిలో దుర్గామాతను దర్శించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి,సెప్టెంబర్28 (సూర్యరేఖ)**బెల్లంపల్లి నియోజకవర్గం దుర్గామాతను ఎమ్మెల్యే గడ్డం వినోద్ పలు వార్డుల్లో భక్తి,సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,మాజీ జెడ్పీటీసీ కర్నూరి రామచందర్,పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య ఓబీసీ రాష్ట్ర నాయకులు బండి ప్రభాకర్ యాదవ్ బండి రాము,బండి లక్ష్మణ్ మునిమంద రమేష్,



మాజీ పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రజల సంక్షేమం,పట్టణ అభివృద్ధి కోసం కొనసాగిస్తున్న కృషి,భక్తి కార్యక్రమాల్లో నేరుగా పాల్గొని ప్రజలలో సేవా భావాన్ని ప్రేరేపించడం ద్వారా ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. అన్నదానం కార్యక్రమాల్లో ఆయన ప్రగాఢ దయ ఆత్మీయత ప్రతీ ఒక్కరిని ప్రభావితం చేసింది.బెల్లంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి భక్తి, ప్రజా సేవలలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తోంది

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రామంతపూర్ లో విజయదశమి వేడుక






ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ).ఒకప్పుడు ఆత్మన్యూనతతో ఉన్న హిందువు ఈనాడు 'గర్వీసే కహోహం'హిందూ' అనే స్థితికి రావడానికి సంఘం యొక్క100 ఏళ్ల ప్రయాణడు కారణమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భాగ్ కార్యవాహక్ లింగంపల్లి పురుషోత్తమ్ జీ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘం స్వయం సేవకుల ద్వారా సమాజంలో సామాజిక సమరసత స్వదేశీ,పౌర విధులు కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని కోరారు.గత నూరు సంవత్సరాలుగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో సంఘటన, వ్యక్తి నిర్మాణం,జాతీయ శీల నిర్మాణం చేపట్టడం దేశభక్తిని పెంపొందించడం జరిగింద న్నారు. రామంతాపూర్ నగర్,బాలకృష్ణానగర్ బస్తీ విజయదశమి ఉత్సవ కార్యక్రమానికి అతిధిగా గంజి యాదగిరి (రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్) పాల్గొన్నందుకు చాలా ఆనందంగా,గర్వంగా ఉదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లిటం నరసింహారెడ్డి మహేశ్వర్ రెడ్డి స్వయం సేవకులు,కుటుంబాలతో పాల్గొన్నారు.

## శ్రీమహా చండీ అవతారంలో దుర్గమ్మ వారు..



నిజాంపేట,సెప్టెంబర్28 (సూర్యరేఖ) మండల కేంద్రంలోని శ్రీదుర్గా మాత ఉత్సవ కమిటీ 21వార్షికోత్సవంలో భాగంగా ఏడవ రోజులో భాగంగా శ్రీదుర్గా అమ్మ వారు శ్రీ మహాచండి దేవి రూపంలో భక్తులకు దర్శ నమిచ్చారు.ఈ సందర్భం గా గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణశాస్త్రి మాట్లా డుతూ నవరాత్రుల్లో ఏడవ అవతారం మహాచండీ అవతారం అత్యంత శక్తివంతమైనది.ఈ రూపంలో అమ్మవారు అతి దారుణమైన దుర్మార్గులను సంహరించి ధర్మాన్ని స్థాపిస్తారు.మహా చండి అనేది అన్ని దేవతల శక్తుల సమ్మేళనం అని తెలి పారు. అమ్మవారికి చప్పన్ భోగ్ ద్వారా నైవేద్యంగా108 రకాల తీపి పదా ర్థాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం అమ్మవారికి ఎంతో ఇష్టకర మైన డప్పు చప్పుల మేలాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీదుర్గా మాత ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయలు..



నిజాంపేట,సెప్టెంబర్28(సూర్యరేఖ)గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి బైక్ పై నుంచి కింద పడి మహిళకు తలకు తీవ్ర గాయాలైన సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది.ఈ మేరకు నిజాంపేట గ్రామానికి చెందిన కొమ్ముల పద్మ,లక్ష్మణ్ దంపతులు తన వ్యవసాయ పొలం వద్దకు బైక్‌పై వెళ్తుండగా బైక్ అదుపు తప్పి కింద పడడంతో కొమ్ముల పద్మకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంటనే స్పందించిన 108సిబ్బంది ఆమెను హైదరాబాద్‌లో నిమ్స్‌కు తరలించారు.

## చౌకత్ పల్లి గ్రామం నుండి ప్రగతి ధర్మారం వరకు బీటీ రోడ్డు వేసేది ఎప్పుడు.?



నిజాంపేట,సెప్టెంబర్28(సూర్యరేఖ) మండల పరిధిలోని చౌకత్ పల్లి గ్రామం నుండి ప్రగతి ధర్మారం వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించాల ని గ్రామస్తులు వేడుకుంటున్నారు.ఈ భారీ వర్షాలకు రోడ్డు కాస్త బురదమయం గుంతలు గుంతలుగా కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆరోపించారు.ఇటీవల రోడ్డు కొరకై నిధులు మంజూరైనప్పటికీ రోడ్డు పనులలో ఆలస్యం ఏర్పడడం ఏమిటని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్లలో ఇరు గ్రామాల ప్రజలకు రోడ్డు వేస్తామని,చెప్పి రోడ్డు పనుల ప్రారంభించకపోవడం అంతరాయం ఏమిటో అని గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి త్వరగా బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరారు.

## భగత్ సింగ్ త్యాగాన్ని నేటి విద్యార్థి లోకం ఆదర్శంగా తీసుకోవాలి

కేయం.గురుచరణ్



నాంపల్లి, హైద్రాబాద్, సెప్టెంబర్28(సూర్యరేఖ) పురానాపూల్ లోని రహీంపుర బాలాజీనగర్ లోని భగత్ సింగ్ జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని మహాత్మాజ్యోతిరావు పూలే, యువ మంచ్ నేతృత్వంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మహాత్మాజ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు కేయం. గురుచరణ్ అతిధులుగా మహత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ యువసేన అధ్యక్షుడు జి నరేష్ కుమార్ నాగిరెడ్డి,లు తదితరులు హాజరై భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ ముష్కరులను ఎదిరించి,తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు.భగత్ సింగ్ త్యాగాన్ని నేటి విద్యార్థి లోకం తప్పక ఆదర్శంగా తీసుకోవాలని కోరారు..

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్..








బెల్లంపల్లి,సెప్టెంబర్28(సూర్యరేఖ)బెల్లంపల్లి పోచమ్మ చెరువు వద్ద సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరిశీలించారు.మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనేలా భద్రత,వెలుతురు, నీటి సదుపాయాలు పారిశుద్ధ్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసీపీ రవికుమార్,టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య,మునుముందు రమేష్,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంకు కాలనీ దుర్గామాత అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత



దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల



ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ)చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీ దుర్గామాత అమ్మవారి ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మవారికి కార్పొరేటర్ బన్నాల గీత ఒడిబియ్యాన్ని సమర్పించారు.అనంతరం కళ్యాణపురికాలనీలో ఏర్పాటు చేసిన చండీ హోమం కార్యక్రమంలో దుర్గామాత అమ్మవారి మండపాలను కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ దర్శించుకున్నారు. డివిజన్ లోని సాయిరాంనగర్ కాలనీ,రాఘవేంద్రనగర్ కాలనీ కళ్యాణ్ పూరి కాలనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాలలో ముఖ్యఅతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారు. అనంతరం-అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసా ధన వితరణ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,కోకొండ జగన్, రామాంజనేయులు బంటి, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే..

మాజీ మంత్రి హరీష్ రావు






ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ) ఉప్పల్ లోని శిల్పా రామంలో ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా మన గుడి- మన బలం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ గవర్నర్ దత్తాత్రేయ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సూరభి వాణీదేవి,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చట్టాలు చేయలేని పనులు దేవుడిపై ఉన్న విశ్వాసం,నమ్మకం చేస్తాయని పేర్కొన్నారు. ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు అర్చకులకు సిబ్బందికి వేతనాలు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. ఆలయాలకు ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని చెప్పారు.భవిష్యత్ తరాలకు విశ్వాసం నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాలాచారి, దేవిప్రసాద్,పలువురు నేతలు పాల్గొన్నారు.

## 126వ ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ) రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేశ ప్రధాని నరేంద్రమోదీ మనసులో మాట 'మన్ కీ బాత్' 126వ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వివిఎస్ ప్రభాకర్ విచ్చేసి బిజెపి నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులతో కలిసి మాన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... రాజకీయాలకంటే ఎక్కువగా సామాజిక, సాంస్కృతిక పర్యావరణ ఆరోగ్యం,యువత ప్రేరణ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని,ప్రజల సూచనలను తీసుకుని వాటిని ప్రసంగంలో ప్రస్తావించడం ఈ మన్ కీబాత్ ప్రత్యేకతగా నిలిచిందని ఇందులో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ తన 126వ "మన్ కీబాత్"లో దేశ ప్రజలకు ముఖ్యమైన సందేశం అందించాలని వెల్లడించారు.

# జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేయడం ఆర్.ఎస్.ఎస్ ధ్యేయం





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా కార్వాన్ నగర్,కార్వాన్ బస్తీ ఆధ్వర్యంలో కార్వాన్ ప్రాంతంలోని క్రాంతిభవనంలో విజయదశమి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని విజయదశమి ఉత్సవ ప్రముక్ పడాల అనంత కృష్ణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భోగ రాజేశ్వర్(ప్రముఖ సీనియర్ న్యాయవాది), ముఖ్యవక్తగా జమాల్ పుర్ గంగాధర్ (ప్రభుత్వం డిగ్రీ కళాశాల అసోసియేటెడ్ ప్రొఫెసర్,శ్రీ సరస్వతి విద్య పీఠం గోల్కొండ భాగ్ కార్యదర్శి) మాననీయనగర్ సంఘచాలక్ చాట్ల వజ్రలింగం (కార్వాన్ నగర్ సంగచాలక్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా,దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమౌతుందని దేశం విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందని దేశ పరమవైభవ స్థితి సాధనే ధ్యేయమని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో 200 మంది స్వయం సేవకులు పలువురు బస్తీ పెద్దలు,పురప్రముఖులు పాల్గొన్నారు.

# మల్లికార్జుననగర్ శ్రీదుర్గా భవాని అమ్మవారి సన్నిధిలో ఘనంగా చండీ హోమం





**ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్**

**ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** చిలుకానగర్ మల్లికార్జుననగర్ లో శ్రీదుర్గాభవాని అమ్మవారి సన్నిధి వద్ద చండీ హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ ప్రభాకర్ హాజరై హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ ప్రజలు సుఖశాంతులతో ప్రశాంతంగా ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని అమ్మవారి చండీ హోమం విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూరి అనిల్ కుమార్,సంఘీ స్వామియాదవ్,వనమాల కిరణ్,తాటి సంపత్ అరుణ్ కుమార్,శుభం తోమార్, మంగళపల్లి మహేష్ అపని రమేష్,గోవింద్ రెడ్డి, తిరుపతి నరసింహ ఆంజనేయులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం కూడా విజయవంతంగా పూర్తి చేశారు.సహకరించిన కాలనీవాసులకు మల్లికార్జున్ నగర్,చిల్కానగర్ వాసులకు ధన్యవాదాలు తెలిపారు.

## మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆత్మీయంగా విజయదశమి ఉత్సవం



**ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ)**సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కీలక పాత్ర పోషిస్తోందని ఆర్ఎస్ఎస్ వక్తలు చిన్న బోయిన బలరాం,శివకోటిలు అన్నారు.దసరా ఉత్సవంలో పాలుపంచుకుంటున్న స్వయం సేవకులకుఅభినందనలు తెలిపారు. చిలుకానగర్ శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విజయదశమి ఉత్సవంలో చిన్న బోయిన బలరాం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆదివారం ఉదయం ఆత్మీయ వాతావరణంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వయం సేవకులు పాల్గొన్నారు.సంఘ కార్యశతాబ్ది కార్యక్రమాల భాగంగా దీనిని ఏర్పాటు చేశారు.పూర్తి గణవేష్ తో (యూనిఫామ్)వచ్చిన స్వయం సేవకులతో ప్రాంగణం కళకళలాడింది. కాలనీలోని స్థానికులు కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చారు.విజయదశమి స్ఫూర్తిని చిలుకనగర్, మల్లికార్జుననగర్ వాసులు కుటుంబంతో సహా పంచుకున్నారు.కార్యక్రమానికి ముఖ్యవక్తగా ఆర్ఎస్ఎస్ చిన్న బోయిన బలరాం 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్100 సంవత్సరాలుగా సమాజ నిర్మాణంలో పాలు పంచుకుంటున్నదని సోదాహరణంగా వివరించారు. పంచపరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకువచ్చాయని అన్నారు.

## ఘనంగా బహుజన బతుకమ్మ సంబరాలు




**నిజాంపేట,సెప్టెంబర్28(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఆదివారం బహుజన బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సి.అనిత కుమారి,హాజరై డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించి గ్రామ మహిళలచే బతుకమ్మ ఆటపాటలతో అలరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఊరూరా వాడవాడల్లో ఆడపడుచులు బతుకమ్మ ఆడి తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పాలన్నారు. అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ అని తెలంగాణ పోరాట అమరవీరులకు ఉద్యమాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి మసులూరు,అమరవీరుల బంధుమిత్రుల రాష్ట్ర కన్వీనర్ దేగల రమ,రైతు కూలీ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి బోనాల స్వామి, సూరంపల్లి మహేందర్,మేగల రాములు మహేష్, కీసర ఎల్లం,తెలంగాణ ప్రజా ఫ్రంట్ రమేష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ టీఎస్ గర్గుల శ్రీనివాస్,బీఎస్పీ పోతారం రాజు,రాజేష్,గన్నారం వెంకటగౌడ్ వల్లపు స్వామి, జోగేల్లిరాజు,తదితరులు పాల్గొన్నారు.

## బోరంచ శ్రీనల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**మనూర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)**బోరంచ గ్రామంలో సుప్రసిద్ధ దేవాలయం శ్రీనల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం.శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా అమ్మవారి మహాశక్తి శ్రీమహాచండీ దేవి రూపంలో దర్శనమిస్తున్న శ్రీనల్ల పోచమ్మ అమ్మవారిని నారాయణఖేడ్. ఎమ్మెల్యే. డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజీ రెడ్డి,గుండె రావు పాటిల్,ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లప్ప,ఆలయ ఏవో శివరుద్రప్ప, తదితర ముఖ్యనాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## బీసీల జోలికొస్తే ఊరుకునేది లేదు..

**స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఆపితే ఖబర్దార్..**

**బీసీలపై కక్ష సాధింపు మానుకోవాలి..**

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారం**



**రామాయంపేట,సెప్టెంబర్28(సూర్యరేఖ)** స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే దాన్ని ఓర్వ లేక కొందరు కోర్టులకు వెళ్లడం పట్ల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను రాజకీయంగా ఎదగకుండా కుట్ర చేయడం మంచి పద్ధతి కాదన్నారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా ఎదురుగా లేకపోయారని ఇప్పుడే రాజకీయంగా చైతన్యమై ఎదుగుతున్న తరుణంలో బీసీలపై అగ్రవర్ణాలు కుట్రలు చేయడం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్లు ఇస్తే దాన్ని అడ్డుకోవడానికి కోర్టుకు వెళ్లడం సరికాదన్నారు.బీసీల జోలికి వస్తే ఎంతటి వారినైనా సహించే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

## నందిగామలో దుర్గమ్మ వారికి బోనాలు..



**నిజాంపేట,సెప్టెంబర్28(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శ్రీదుర్గా మాత ఉత్సవ కమిటీ14వ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం దుర్గమ్మ కొలుపు డప్పుల మధ్య ఊరేగింపుగా తరలి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో బోనాలను సమర్పించారు.అనంతరం దుర్గమ్మ సన్నిధి వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గామాత స్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలం ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు..

**కొల్చారం మండలం బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ బైకరి శ్రీకాంత్..**



**కొల్చారం,సెప్టెంబర్ 28(సూర్యరేఖ)** కొల్చారం మండల ఆడపడుచులకు, ప్రజలకు బతుకమ్మ,దసరా పండగను కొల్చారం మండలం బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ బైకరి శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.అలాగే దసరా పండుగ కూడా ప్రజలందరూ కొత్త బట్టలు ధరించి దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని ,గత సంవత్సరం నుండి మళ్లీ వచ్చే బతుకమ్మ పండుగ,దసరా పండగకు మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లి ఆయురారోగ్యాలతో పాడిపంటలు పశువులను అందర్నీ భగవంతుడు చల్లగా చూడాలని ఆ భగవంతుని వేడుకుంటున్నానని ఆయన తెలిపారు

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**మందమర్రి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** భారత స్వాతంత్ర్య సమర యోధుడు,విప్లవ జ్వాల భగత్ సింగ్118వ జయంతి వేడుకలను మాజీ సైనికుడు,సింగరేణి ఎస్అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్వాల్,రాణి పివ్వాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ పాత విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాల ప్రాంతంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేష్ పివ్వాల్,రాణి పివ్వాల్ భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల సమర్పించి నివాళులు అర్పించి,కేకే కట్ చేసి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు హెచ్.రవీందర్ పాల్గొని మాట్లాడుతూ... బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు.దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాలకే ప్రాణ త్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు.భగత్ సింగ్ త్యాగాన్ని నేటి యువత తప్పక ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సరిహద్దుల్లో పోరాడిన ఆర్మీ సైనికుడు రాజేష్ పివ్వాల్ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ రచించిన పుస్తకాలు అద్భుతంగా ఉన్నాయని,అతనికున్న దేశభక్తిని అభినందిస్తూ రాజేష్ పివ్వాల్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సుందిళ్ల రాజయ్య, దానపల్లి తిరుపతి రామిరెడ్డి లక్ష్మిదేవి నక్క వెంకటస్వామి కుమార స్వామి కొమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## యువత భగత్‌సింగ్ అడుగుజాడల్లో నడవాలి..

**భగత్ సింగ్ కు నివాళులర్పించిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ -2 సూరెడ్డి వినయ్ రెడ్డి**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** నేటి యువత భగత్‌సింగ్ అడుగుజాడల్లో నడవాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ -2 సూరెడ్డి వినయ్ రెడ్డి పిలుపునిచ్చారు.భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు.ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ -2 సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన భగత్ సింగ్ చిత్రపటానికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సూరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ...ధైర్యానికి ప్రతీక,దేశ భక్తికి ప్రతిరూపం,వీరత్వానికి మరో పేరు,నవతరానికి ఒక స్ఫూర్తి,అంతులేని ధైర్యానికి కోలమానం ఉరితాడుతో ఉయ్యాలలూగిన భారత తేజం స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని అభివర్ణించారు.సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దోపిడీ,పీడన లేని సమ సమాజం కోసం పోరాడడమే భగత్‌సింగ్ కు అర్పించే నిజమైన నివాళియని పేర్కొన్నారు.భగత్‌సింగ్ దేశానికి చేసిన సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి సీనియర్ నాయకులు అడికే రాజు బొమ్మరాజు నరసింహ,నెరుట్ల జగన్,చేదం వెంకటరమణ గుప్తా రామారావు కిరణ్ షేకర్ చంద్రశేఖర్,సోఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలం వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు..



**కొల్చారం,సెప్టెంబర్28(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు తీరోక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..చక్కని బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలు పాడుకుంటూ అక్కలు చెల్లెళ్లు తల్లులు చిన్నలు పెద్దలు గ్రామ ప్రజల సమక్షంలో బతుకమ్మలను ఒక్క దగ్గర పెట్టి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుకుంటూ మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారు. పురుషులు కొలహాటాలతో బతుకమ్మ పండుగ, దసరా పండగను ఘనంగా జరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మేఘమాల సంతోష్ కుమార్,వరిగుంతం గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీదుర్గా పరమేశ్వరి ఆలయంలో మహాచండీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గా పరమేశ్వరి





**ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ ప్రక్కన గల వెలుగుగుట్ట దేవాలయం నందు శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఏడవ రోజు శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారు మహాచండీ అలంకారంలో అత్యంత కన్నుల పండుగగా భక్తులకు దర్శన మిచ్చారు.ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం,దుర్గాసూక్తము,శ్రీసూక్తంతో మహాభిషే కము, మహాలక్ష్మీ అలంకారము సుహాసినిలచే కుంకుమార్చన,16 రకాల హారతులు మరియు మహా మంగళహారతి మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల మధ్య కన్నుల పండుగ జరిగింది.తదనంతరము చండీ హెూమం వేద పండితులచే నిర్వహించడం జరిగింది. అనంతరం మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించ డం జరిగింది. అలాగే సాయంత్రం 6గంటలకు శ్రీచక్రానికి కుంకుమార్చన జరిగినది.తదనంతరం మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ ఎనిమిది గంటలకు ఊంజల్ సేవ దేవాలయ అర్చక సిబ్బందిచే నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాలకు దేవాలయ అర్చక సిబ్బందితో పాటు దేవాలయ కార్య నిర్వాహణాధికారి మరియు కమిటీ సభ్యులు రఘు,మురళీకృష్ణ,శ్రీకాంత్ రెడ్డి దాతలు విజయ్ కుమార్,సురేష్ బాబు, రాజకు మార్ పాండే,గొరిగే మల్లేష్ (ఏ.జి.పి) దంపతులు, మంజుల లక్ష్మి కవిత సునీత విశేషమైన భక్తులు నడుమున కార్యక్రమాలు పూర్తి అయ్యాయి.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**




**రాజేంద్రనగర్, సెప్టెంబర్28 (సూర్యరేఖ)** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.శ్రీదేవి శరన్నవరాత్రు ల సందర్భంగా ఆరవ రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంగా రాజేంద్రనగర్ లోని శాంతినగర్ బస్తీలో వెలిసింది.శనివారం రాత్రి శాంతినగర్ బస్తీ వాళ్లు మహాలక్ష్మి అవతారానికి పూజలు నిర్వహించి మహా ప్రసాదం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వై.శ్రీధర్ భక్తుల కొంగుబంగారమై విలసిల్లుతున్న అమ్మవారు ప్రజలందరిని కంటికి రెప్పలా కాపాడి రాబోయే దసరా ఉత్సవాలు బతుకమ్మ పండుగలు అమ్మవారు ఆశీస్సులు ఉండాలని కోరారు.ప్రజల జీవితంలో దసరాను మించిన పండుగ లేదన్నారు.దసరా పండుగలో మన సంప్రాదాయం,సంస్కృతితో పాటు ఆత్మీయత మిళితమై ఉందన్నారు.ఈ పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడు ఎంత శక్తి వంతంగా కనిపిస్తున్నా, చివరికి మంచితనమే విజయం సాధిస్తుందని,దసరా పండుగ దీనిని గుర్తు చేస్తుందన్నారు. చెడు పై మంచి విజయం సాధించిన రోజు విజయ దశ మి అన్నారు. విజయ దశమి రోజు పాలపిట్టను చూస్తే శుభం కలుగుతుందని, అమ్మవారి ఆశీస్సు లు ప్రజల దీవెన ఎల్లప్పుడు ఉండాలని,ఈ దసరా మారిన్ని విజయాలను అందించాలని కోరుకుంటున్నట్లు ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు కప్పినాగేష్ చిన్మయానందస్వామి ఈ.వేణుగోపాల్ కే.మురళీకృష్ణ వై.గోపాల్ రఘువరన్ రెడ్డి కే.శ్రీధర్ కే.రమేష్ కే.శశిధర్ కే.ధనరాజ్,కే.మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న నారగూడెం మల్లారెడ్డి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)**మన్ కీ బాత్ కార్యక్రమంతో ప్రధాని మోడీ దేశ ప్రజలతో నిరంతరం సంభాషిస్తున్నారని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమం 126వ ఎపిసోడ్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని డీడీ నేషనల్ ద్వారా బూత్ నెంబర్ 140లో బీజేపీ నాయకులు సాయి యాదవ్ నివాసంలో బీజేపీ నాయకులు తిలకించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ పలు కీలక విషయాలను చర్చించారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రదానమంత్రి నరేంద్రమోడీ దేశ శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నార న్నారు.గతంలో ఏ ప్రధాని చేపట్టని విధంగా మన్ కీ బాత్ కార్యక్రమంతో దేశప్రజలందరికీ దగ్గరయ్యారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధాని మోడీ చెప్పిన ప్రతివిషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి దేశ ప్రజలను ఉత్తేజపరచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సాబాద విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి ..

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**



**మణికొండ,సెప్టెంబర్28(సూర్యరేఖ)** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ గ్రామదేవత శ్రీనల్లపోచమ్మ ఆలయ ఆవరణలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకల సందర్భంగా ఆదివారం జగన్మాత పూజా కార్యక్రమాలు,చండీ హెూమం,తత్ పర్యంతం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక భక్తులు,ఆత్మీయ కుటుంబ సభ్యులు,గుట్టమీది నరేంద్ర,కుమార్ గౌడ్,పద్మ రావు,బాబు రావు మోహన్ సింగ్,శ్రీశైలం,మహేందర్,సుమన్,కుంభగల్ల ధనరాజ్, అందే లక్ష్మణ్ రావు,రామ్ సుబ్బారెడ్డి,మాల్యాద్రి నాయుడు రాజేంద్రప్రసాద్ విజయలక్ష్మి,యాలాల కిరణ్,భాను చందర్,సుమనళిని,కందాడ ప్రవీణ్ మంజు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీపార్కులో ఉచిత యోగ శిక్షణ..

**యోగ ఇంచార్జి బి.సుగుణ**







**మణికొండ,సెప్టెంబర్28(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ప్రజలందరూ ఆరోగ్యముగా ఉండాలని నేతాజీ పార్క్ యోగ ఇంచార్జి బి.సుగుణ అన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అలకాపూర్ నేతాజీ పార్కులో ఉచిత యోగ సాధన నిర్వహిస్తున్నట్టు ఆమె వివరించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థలు,సంఘ సేవకులు,రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సహకరించాలని కోరారు.ఆదివారం ఉదయం స్థానిక ప్రజలను చైతన్య పరచాలనే సదుద్దేశంతో ప్రతి ఒక్కరూ 'నిత్యం యోగ చేయండి ఆరోగ్యముగా ఉండండి,యోగా శరణం గచ్చామి' అనే నినాదాలు చేస్తూ అల్కాపూర్ టౌన్షిప్ మహాత్మా గాంధీ పార్కు నుండి మొదలు పెట్టి సూర్య నమస్కార్ కూడలి వరకు యోగ ప్రచార్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్,నూకరాజు విజయసింహ శ్రీనివాస్,నేతాజీ పార్క్ సాధాక్స్,మహాత్మా గాంధీ పార్క్ సాధాక్స్,స్కైలా అపార్ట్మెంట్ సాధక్స్,చిత్రపురి బ్రాంచ్ రవి కుమార్,సనత్ నగర్ బ్రాంచ్ కుసుమ,నిర్మల తదితరులతో పాటు డిస్ట్రిక్ట్ 1 అధ్యక్షుడు వర్ధన్ నాయక్, సెక్రటరీ యుగేందర్,జోనల్ అధ్యక్షురాలు మంజు అగర్వాల్ తదితరులు పాల్గొని యోగా సాధన ర్యాలీని విజయవంతం చేశారు.

# దసరా సెలవును మార్పు చేయాలి

**జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తారీకును వెలువరించండి..**
**సిఐటియూ నాయకులు**



**మందమర్రి,సెప్టెంబర్28(సూర్యరేఖ)**జూనియర్ అసిస్టెంట్ పరీక్ష ఎప్పుడూ నిర్వహిస్తారో తారీకును వెలువరించాలని,అలాగే దసరా సెలవు మార్పుపై సింగరేణి యాజమాన్యం,గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఇప్పటివరకు స్పందించకపోవడం సరైన విధానం కాదని సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకట స్వామి,కార్యదర్శి అల్లి రాజేందర్,లు మండిపడ్డారు.త్వరలో మందమర్రి ఏరియాలో జరగనున్న మహాసభల నేపథ్యంలో అన్ని పిట్ కమిటీలను నూతనంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమంలో భాగంగా ఆదివారం సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించిన కాసిపేట 2గని ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకట స్వామి,కార్యదర్శి అల్లి రాజేందర్,లు పాల్గొని మాట్లాడుతూ...సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా గత 15 రోజుల ముందుగానే దసరా సెలవు మార్పు చేయాలని యాజమాన్యంకు విజ్ఞప్తి చేశామని, యాజమాన్యం చెల్లింపు తేదీని తెలియజేయకుండా లాభాలవాట సర్క్యులర్ ఇవ్వడం సరైనది కాదని అన్నారు.దీన్ని ఆసరా చేసుకుని గుర్తింపు ప్రాథమిక సంఘాలు శనివారం 27న చెల్లింపులు చేస్తున్నారని ప్రకటనలు చేసి కార్మికుల ఖాతాల్లో డబ్బులు వేయలేదన్నారు.ఇప్పుడు కార్మికులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిస్తూ ఎద్దేవా చేశారు. లాభాలు ఎక్కువ వచ్చిన కార్మికులకు,లాభాలు తక్కువ పంచుతున్న సంఘాలు గుర్తింపు సంఘం నిరసనలు తెలుపుతున్నామనడం ప్రాతినిధ్య సంఘం మా గొప్ప అని చెప్పుకోవడం సరైనది కాదన్నారు.ఇప్పటివరకు అన్ని కార్మిక సంఘాలు జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తారీఖుపై యాజమాన్యం స్పందించాలని,కార్మిక సంఘాల విజ్ఞప్తులను పట్టించుకోకుండా మొండికి పోవడం సరైనది కాదని అన్నారు.దసరా సెలవు మార్పు,జూనియర్ అసిస్టెంట్ పరిక్షా తేదీ,మెడికల్ బోర్డ్ నిర్వహణపై గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు స్పందించి యాజమాన్యం దృష్టికి మరొక్కసారి తీసుకెళ్లాలని సూచించారు.కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు కూడా స్పందించి కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికులు వారి కుటుంబాలతో దసరా పండుగను ఆనందంగా జరుపుకునేలా చూడాలని ఇతర సమస్యల పరిష్కారం కోరకు పాటు పడేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాసిపేట 2గని సిఐటియు నాయకులు కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రధాని మన్‌కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ శ్రేణులు





**రాజేంద్రనగర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ ఖ్యాతిని నలు దిశల చాటిన మహనీయుడని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ కొనియాడారు.మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించి దేశ ప్రజలకు సైతం దగ్గరయ్యారని అన్నారు.ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితారెడ్డి గృహంలో నిర్వహించారు.ఈ సంద్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...ప్రధాని మోడీ దేశ ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అంశాన్ని వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రధాని మోడీ చెప్పిన ప్రతి అంశాన్ని ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తామన్నారు. ప్రధాని మోడీ దేశంలో జరుగుతున్న అనేక గుణాత్మక మార్పులను వివరించారని,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు.మన్ కి బాత్ కార్యక్రమాన్ని దేశ పౌరులందరూ చూడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని మోదీ అనేక విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని వై.శ్రీధర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా నాయకులు బొక్క బాల్ రెడ్డి,బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు డి.సత్యనారాయణ ముదిరాజ్,దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కోరని సదానందం డివిజన్ బిజెపి అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్, కొత్త సోల్కర్ రెడ్డి,మంకీ బాత్ కన్వీనర్ మల్లేష్ చారి,సులిగే విటల్,గడీల పద్మావతి,మన్కీ బాత్ కార్యక్రమం కోక్ కన్వీనర్ సరితా రెడ్డి,వాసు శ్రీకాంత్ రెడ్డి బాలకృష్ణ, పవన్,యాదయ్య,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు





**రాజేంద్రనగర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** మన సంస్కృతి,సంప్రదాయాలకు విజయదశమి వేడుకలు అద్ధం పడుతాయని షాహిన్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ అనిల్ కుమార్ పాటిల్,ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక ప్రముఖ గరుడ విజయ్ కుమార్,లు అన్నారు.ఆదివారం ప్రేమావతిపేట్ బస్తీలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా హాజరైన వారు మాట్లాడుతూ. దేశంలో ఆర్ఎస్ఎస్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని స్వయం సేవకులు యొక్క కృషి కారణంగానే దేశంలో ఎన్నో మార్పులు చూసామని,ఇది చాలా గర్వకారణంగా ఉందని వారు వ్యాఖ్యానించారు. విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.దుర్గామాత స్వరూపమే భారతమాత వందేమాతర గేయంలో బంకిన్ చంద్ర చటర్జీ భారతమాతను దుర్గామాత స్వరూపంగా దశ ప్రహరణ దారిని అని కీర్తించాడన్నారు.విజయదశమి విశిష్టతను పురాణంలో మహిషాసుర మర్దని సంహారం శక్తి ఉద్భవం దుర్గామాత వివిధ రూపాల గురించి అదేవిధంగా చెడు పైన మంచి విజయం అసుర శక్తి పైన దైవ శక్తి విజయంగా కీర్తించారన్నారు. ఆర్ఎస్ఎస్ 1925వ సంవత్సరంలో డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవర్ వారు స్థాపించారు అని భారతదేశం వేల సంవత్సరం బానిసత్వంలోకి వెళ్లడానికి అనైక్యత అనైక్యత కారణమని హిందువులని సంఘటిత పరచడం కోసం రాష్ట్రీయ స్వయంసేవక సంఘం గత వంద సంవత్సరాలుగా పనిచేస్తుందన్నారు.సమాజంలో పంచపరివర్తన్ రావాలని సంఘ కార్యం ఈశ్వరియా కార్యం అని చెప్పారు.

## బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..

**రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్28 (సూర్యరేఖ)** ప్రజలందరూ విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ దుర్గాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దేవి శరన్న రాత్రుల సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగా దుర్గాష్టమి రోజున బతుకమ్మ పండుగ కార్యక్రమం ఉంటుందని,ఇళ్ళ ముందు బతుకమ్మ ఆడి అందరం పత్తికొండ హనుమాన్ నగర్ నిమజ్జనం చేయడానికి జిహెచ్ఎంసి వారు మంచినీటిని శుభ్రపరిచి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా మహిళలు బతుకమ్మ ఆడటానికి,పాటలు పాడడానికి బైక్ సిస్టం సౌండ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు బతుకమ్మను నిమజ్జనం చేయడానికి రావాలని కోరారు.

## జీన్ మాత నిశాన్ యాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్



**రాజేంద్రనగర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)**జీన్ మాత ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గానగర్ నుండి జీన్ మాత నిశాన్ యత్రను రంగ రంగ వైభవంగా తీసుకెళ్లారు.ఈ యాత్ర దుర్గానగర్ నుండి పల్లె చెరువు బండ్లగూడ మీదుగా చాంద్రాయణగుట్టలోని జీన్ మాత దేవాలయానికి భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో మహిళల నృత్యాలతో చూడముచ్చటగా కొనసాగింది.ఈ యాత్ర పలువురుని ఆకర్షితులను చేస్తుంది.ప్రతి సంవత్సరము దసరా పండుగకు నాలుగు రోజుల ముందు ఈ యాత్రను కిషోర్ తోషివాలె దిలీప్ తో శివాలె జగదీష్ అగర్వాల్ ముఖేష్ భాయ్ విరు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్, రాజేష్ యాదవ్,గుమ్మడి కుమార్,ఎడ్లకాడ సూర్యం,జీవన్ దాస్,ఈర్లపల్లి ప్రవీణ్,కొంపల్లి జగదీష్,గంజి రాజు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాంతక వైరల్ వ్యాధి రేబిస్..

**రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి..**
**మండల పశు వైద్యాధికారి తిరుపతి**




**మందమర్రి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** రేబిస్ అనేది మెదడు,నరాలకు సంబంధించిన ప్రాణాంతక వైరల్ వ్యాధి అని,ఇది వ్యాధి సోకిన జంతువుల లాలాజలం ద్వారా వ్యాపిస్తుందని,వ్యాధి తీవ్రమైనది కాబట్టి దానిపై అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని మండల పశు వైద్యాధికారి తిరుపతి అన్నారు.మండల కేంద్రంలోని మందమర్రి (వి)ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో ఆదివారం ప్రపంచ రేబీస్ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని పెంపుడు జంతువుల యజమానులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ...రేబిస్ వ్యాధికి టీకా మందు కనిపెట్టిన ప్రముఖ ఫ్రెంచ్ శాస్త్రవేత్త లూయిస్ పాస్చర్ వర్ధంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 28న ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా రేబీస్ టీకా అందుబాటులో ఉందని,100 శాతం రెబీస్ వ్యాధి నుండి కాపాడే అవకాశం ఉన్నప్పటికీ,ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 59,000 మంది ప్రజలు రేబీస్ వ్యాధితో మరణిస్తున్నారన్నారు.ప్రజల్లో రేబీస్ వ్యాధిపై అవగాహన లేకపోవడం నిర్లక్ష్యం మూలంగా మరణాలు సంభవిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేబీస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించి,పెంపుడు జంతువులను కాపాడు కోవాలని, కుక్కకాటు ద్వార రేబీస్ వ్యాధి మనుషులకు,ఇతర జంతువులకు విస్తరిస్తుందని,సమయానికి టీకా మందు వేయడం వలన వ్యాధిని పూర్తిగా నివారించ వచ్చున్నారు.ఈ సందర్భంగా 65 కుక్కలకు ఉచితంగా రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి కృష్ణవేణి,గోపాల్,పానుగంటి శ్రీనివాస్,చెన్నయ్య, మంచికట్ల రమేష్,రాయమల్లు,పెంపుడు జంతువుల యజమానులు పాల్గొన్నారు.

# దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి




**రాజేంద్రనగర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా డివిజన్ పరిధిలోని ప్రగతికాలనీ పద్మశాలిపురం బుద్వేల్ పలు కాలనీలో దుర్గామాత అమ్మవారి మండపాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ప్రగతికాలనీలో నిర్వహించిన భరతనాట్యం కార్యక్రమంలో గెలుపొందిన చిన్నారులను ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరికీ దేవి శరన్నవరాత్రి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజ లందరూ సుఖసంతోషాలతో అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.ఈ



కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు గజ్జల కృష్ణ యాదవ్, మహేందర్, సత్తి రెడ్డి కరుణాకర్ రెడ్డి రంజీస్ అమృత కళాక్షేత్రం కూచిపడి కే.పావని నరేష్ గౌడ్ శ్రీబ్రహ్మణి భావన మనీషా సంహిత ఆద్య శ్రీవల్లి ప్రణవి జాహ్నవి రస్మిత కిశిఖ క్రిత్విక రోహి ప్రేరణ బబ్లూ ఎన్నుశంకర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం జెడ్పిటిసి స్థానం అన్ రిజర్వుడ్ కావడంతో..అందరి దృష్టి కొల్చారం పైనే




**స్థానిక నాయకులకు తలనొప్పిగా మారిన వైనం..**

**కొల్చారం,సెప్టెంబర్28 (సూర్యరేఖ)** కొల్చారం జెడ్పిటిసి స్థానం అన్ రిజర్వుడ్ కావడంతో స్థానిక నాయకులకు తలనొప్పిగా మారింది.కొల్చారం జెడ్పిటిసి రేసులో బీఆర్ఎస్ పార్టీ నుండి మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన ముత్యం ప్రవీణ్ కుమార్,కొల్చారం మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు,పైతర గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి యాబన్నగారి కరుణమల్లారెడ్డి కుమారుడు రవితేజరెడ్డి,మాజీ జెడ్పిటిసి ముత్యంగారి మేఘమాల భర్త సంతోష్ కుమార్,మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి , వేమారెడ్డి జడ్పిటిసి రేసులో ఉన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు.

**కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో..**

కాంగ్రెస్ పార్టీ నుండి కొల్చారం జెడ్పిటిసి అభ్యర్థి రేసులో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి , కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్,కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఏల్లుగారి శ్రీనివాసరెడ్డి,కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి,కొల్చారం మండలం చిన్న ఘనపూర్ సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,కొల్చారం మండలం జడ్పిటిసి రేసులో ఉన్నారు.

# అడ్మిషన్ ఫుల్ ..అటెండెన్స్ నిల్..!

**జన్నారం ఐటిఐ కళాశాల దుస్థితి..**

**అడ్మిషన్లలో ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు ఉత్తదే నా.!**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,సెప్టెంబర్28(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలో గల ఐటిఐ,ఏటిసి కళాశాలలో గత 15 రోజుల క్రితం వరకు అడ్మిషన్లు కొనసాగినాయి. కొత్తగా ఏర్పడ్డ ఏటీసీ మోజులో చాలామంది అడ్మిషన్లు తీసుకున్నప్పటికీ ఉన్నతాధికారులు తమ కళాశాలకు ఇచ్చిన అడ్మిషన్ల టార్గెట్ 90 శాతం పూర్తి చేశామని చెబుతూ కళాశాల ప్రిన్సిపాల్ బండి రాములు అడ్మిషన్ల విషయంలో ఉత్తమ అవార్డును పొంది సత్కరించబడ్డారు.ఇక్కడ అడ్మిషన్ తీసుకున్న వారందరూ అటెండ్ అవుతున్నారా.!కాని విద్యార్థులు ఎందుకు హాజరు కాలేకపోతున్నారంటే దానికి గతంలో ఈ కళాశాలపై అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ కళాశాల ప్రిన్సిపాల్,ఓ కంప్యూటర్ ఆపరేటర్ పై వచ్చిన కథనాల వల్ల కొంతమంది విద్యార్థులు ఈ కళాశాలలో విద్యను అభ్యసించడానికి వెనుకాడుతున్నట్టు తెలుస్తుంది. గతంలో ఇక్కడ కాంటాక్ట్ బేసిక్ పై పనిచేసిన ఓ కంప్యూటర్ ఆపరేటర్ ఇక్కడికి వచ్చేటటువంటి ప్రిన్సిపాల్ లను మచిక చేసుకుని ఆ కళాశాలలో కాంటాక్ట్ బేసిక్,ప్రైవేట్ గా పని చేస్తున్నటువంటి అటెండర్ ఆయమ్మ,స్లీపర్,ల దగ్గర మీ ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తామని,ఆ కంప్యూటర్ ఆపరేటర్ అప్పటి ప్రిన్సిపాల్ ఓ స్థానిక రాజకీయ నాయకులు కలిసి వీరిని నమ్మించి ఒక్కొక్కరి వద్ద రూ.30 నుండి రూ.40 వేలు వసూలు చేసినట్టు బహిరంగంగా చర్చ జరిగింది. ఈ విషయం వార్త పత్రికలో కూడా ప్రచురితమైంది.ఇప్పుడు పత్రికలో వచ్చిన వార్త ద్వారా కంప్యూటర్ ఆపరేటర్,ను ఆ కళాశాల నుండి తీసివేయగా..డబ్బులు ఇచ్చిన వారు పరిస్థితి ఏమిటి అని అడిగితే,ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్నటువంటి ప్రిన్సిపాల్ ఆ అటెండర్, ఆయామాలను పిలిచి డబ్బులు ఇచ్చినట్టుగా మీరు బయట ఎవరికి చెప్పవద్దని మీరు అధికారుల విచారణలో ఈ విషయం చెప్తే మీ ఉద్యోగాల నుండి తీసివేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వారిపైన ఒత్తిడి తెస్తున్నాడు.ఆ ఐటిఐ కళాశాలలో పలు అక్రమాలకు అండగా నిలిచినట్లు ఆరోపణాలు వినిపిస్తున్నాయి.వరుసగా ఆ కళాశాలపై వచ్చిన అక్రమ కథనాల వలన ప్రస్తుతం ఆకళాశాలలో ఆడపిల్లలు పూర్తిస్థాయిలో కళాశాలకు వెళ్లడానికి భయపడుతున్నట్టు తెలుస్తుంది.వారం రోజుల క్రితం 90 శాతం అడ్మిషన్లు పూర్తి చేశాను అని సత్కరించబడ్డ ప్రిన్సిపాల్ విద్యార్థులు కళాశాలలో హాజరు శాతాన్ని పెంచడంలో విఫలమయ్యారని,ఈ కళాశాల ఆక్రమాలపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని ఎక్స్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇషాక్ కోరారు.

## శాంతినగర్ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ డివిజన్ శాంతినగర్ లో వైభవంగా బతుకమ్మ సంబరాలు**



**ఉప్పల్ సెప్టెంబర్28 (సూర్యరేఖ)** పూలను పూజిస్తూ,ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం. శాంతినగర్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గొళ్ళె కొండ అరుణ,దాసరం రూతమ్మ ,గట్టు ఇందిరా, గుండెల్లి అనిత,యదారం విజయ,జనగాం జైలక్ష్మి, లింగంపల్లి స్రవంతి,మెడ హేమలత, కొండమడుగు రేణుక,ఎడ్ల సుశీల,గౌరపెల్లి పెంటమ్మ,సంఖ్య పొదుపు సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30వ శ్రీతుల్జాభవాని మాత మందిరానికి పాదయాత్ర..




**అందోల్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలంలో 800 సంవత్సరాల క్రితం సాక్షాత్తు చత్రపతి శివాజీ మహారాజ్ నిర్మించబడిన శ్రీతుల్జా భవాని దేవాలయం ఉంది.ఇలాంటి పురాతనమైన దేవాలయం మన ప్రాంతంలో ఉండడం మనందరి అదృష్టం.ఛత్రపతి శివాజీ మహరాజ్ పాద యాత్ర కమిటీ గత 13 సంవత్సరాల నుండి శ్రీభవనమ్మపల్లెలో వెలసిన శ్రీతుల్జాభవాని మాత మందిరానికి పాదయాత్రగా జహీరాబాద్ నుండి అమ్మవారి ఆలయం వరకు వెళ్లడం జరుగుతుంది.అదే విదంగా ఈ సంవత్సరం ఈనెల 30వ తేదీ మంగళవారం, ఉదయం 8 గంటలకు ప్రారంభించడానికి కమిటీ నిర్ణయం చేసింది.ఆదివారం బర్దిపూర్ ఆశ్రయంలో కమిటీ సభ్యులు కర పత్రంను విడులద చేశారు. కమిటీ సభ్యులు కొండాపురం నర్సిములు,డా.పెద్దగొల్ల నారాయణ,విశ్వనాథ్ యాదవ్,శంకర్ సాగర్,శంకర్,శివ మాదినం, మొహమ్మద్ ఇమ్రాన్ మోహన్ దుర్గయ్య శ్రీకాంత్,గ్రామస్తులు,శ్రీపద్ స్వామి,లు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలోంచి బంగారు గొలుసు అపహరణ..




**మందమర్రి,సెప్టెంబర్ 28(సూర్యరేఖ)** వృద్ధురాలి మెడలో నుండి రెండు తులాల పుస్తెలు తాడును అపహరించిన ఘటన మండలంలోని పొన్నారం గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...పొన్నారం గ్రామానికి చెందిన తోట మల్లమ్మ అనే వృద్ధురాలు ఇంట్లో నిద్రిస్తుండగా కుటుంబ సభ్యులు బతుకమ్మ ఆడుతుండగా,ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి వృద్ధురాలు మెడలో నుండి బంగారు గొలుసును ఎత్తుకెళ్లాడు.అప్రమత్తమైన వృద్ధురాలు కేకలు వేయడంతో ఇరుగు పొరుగు వారు వచ్చే సరికి దొంగ పారిపోయాడు.ఈ మేరకు వృద్ధురాలు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ కే శశిధర్ రెడ్డి, రామక్రిష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## మాందాపూర్ ఎంపీటీసీ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా మేతరీ ప్రవీణ్ కుమార్



**అందోల్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ నల్లంపల్లి యూసుపూర్ మాందాపూర్ ఎంపీటీసీ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా మేతరీ ప్రవీణ్ కుమార్ పేరును జిల్లా కమిటీ ఇంచార్జి పీపడ్ పల్లి మోహన్ ప్రకటించారు, ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... రాయికోడ్ మండల ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు చేసిన మోసాలను ప్రజలోకి తీసుకెళ్లి బహుజన బిడ్డలం అంత ఏకమై బహుజన రాజ్యాధికారం కోసం సబ్బండా వర్గాల ఆశీర్వాదంతో బహుజన జెండా ఎగరేస్తాం అని వారు ధీమా వ్యక్తం చేసారు ఈకార్యక్రమంలో వివిధ యువజన సంఘాల నాయకులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




# ధన పిశాచి వచ్చేస్తుంది..

## సుధీర్ బాబు జటాధర నుంచి సోనాక్షి సిన్హా లుక్ వైరల్

హిట్టు, ప్లాపులతో సంబంధం లేకుండా చేసే యాక్టర్లలో ఒకరు టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ తాజాగా ఈ మూవీ సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ విజయదశమి అక్టోబర్ 1 ధన పిశాచి వస్తుంది. చెడు నయా అవతారాన్ని చూసేందుకు రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ సోనాక్షి సిన్హా పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ చూస్తుంటే ఇందులో సోనాక్షి సిన్హా డబ్బు పిచ్చి ఉన్న వ్యక్తి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి తాజా లుక్‌తో సినిమాపై హైప్ అమాంతం పెంచేస్తున్నారు మేకర్స్. ఇటీవలే ఈ మూవీ నుంచి సోల్ ఆఫ్ జటాధర ట్రాక్ ప్రోమోను విడుదల చేయగా.. ఓం నమ : శివాయ్ అంటూ సాగుతున్న ప్రోమో గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్లలో ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలో నటిస్తోంది.

# పవర్ స్టార్ మానియా ..

## రెండు రోజుల్లో వంద కోట్ల కలెక్షన్స్ రాబట్టిన ఓజీ



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ లేటెస్ట్ గ్యాంగ్‌స్టర్ డ్రామా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. భారీ అంచనాల నడుమ రిలీజ్ అయిన ఈ సినిమా, తొలి రోజు నుంచే పవర్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకెళ్తోంది. అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన ఈ చిత్రానికి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ డే ప్రీమియర్స్‌తో కలిపి %ూ+% సినిమా వరల్డ్‌వైడ్ ?154 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ నమోదు చేయడం పవన్ కెరీర్‌లోనే సరికొత్త రికార్డుగా నిలిచింది. బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే గ్రాస్ కలెక్షన్స్‌లో పవన్‌కి ఇదే అత్యధికం. రెండు రోజుల ఇండియా కలెక్షన్స్ చూస్తే.. ప్రీమియర్స్ కలెక్షన్: ?21 కోట్లు, ఫస్ట్ డే (గురువారం): ?63.75 కోట్లు, సెకండ్ డే (శుక్రవారం): ?19.25 కోట్లు మొత్తంగా 2 రోజుల్లో ఇండియాలో నెట్ కలెక్షన్లు: ?104 కోట్లు.ఈ ఫీటుతో పవన్ తన కెరీర్‌లోనే వేగంగా ?100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన హీరోగా నిలిచారు. పవన్ కల్యాణ్ క్రేజ్ దేశాన్ని దాటి విదేశాల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ఓవర్సీస్ బాక్సాఫీస్ వద్ద %ూ+% తొలి రోజు నుంచే 4 మిలియన్ డాలర్ల మార్క్ అందుకొని, రెండో రోజు 4.2 మిలియన్ డాలర్స్ దాటి దూసుకెళ్తోంది. త్వరలోనే 5 మిలియన్ మార్క్ చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. డైరెక్టర్ సుజీత్ పవన్ ఫ్యాన్స్‌కు కావాల్సినటువంటి స్టైల్, యాక్షన్, ఎమోషన్ అన్నీ సమతుల్యంగా మిళితం చేశారు. పవన్ యాక్టింగ్, ఆయన గంభీరత, స్టైల్ స్క్రీన్ మీద చూసి చప్పట్లు కొట్టించేలా ఉన్నాయి. పవర్‌ఫుల్ డైలాగ్స్, ఎలివేషన్స్‌కు ఎస్.ఎస్. తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు గూస్‌బంప్స్ తెప్పించాయి. పవన్ సరసన ప్రియాంక మోహన్ కథానాయికగా నటించగా, విలన్ పాత్రలో ఇమ్రాన్ హష్మీ నటించి మెప్పించారు. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్ ముఖ్య పాత్రల్లో నటించారు.ఈ రికార్డ్ పట్ల సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "ఇది మాస్ రాంపేజ్%ొ% రికార్డుల మోత" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. "ఇదే పవన్ మ్యానియా అంటూ రచ్చ చేస్తున్నారు.

# ఫ్యామిలీతో కలిసుండట్లే.. సెపరేట్‌గా జీవిస్తున్నా..



మెగా హీరో వరుణ్ తేజ్- లావణ్య త్రిపాఠి ఈ మధ్యే పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. ఈ జంటకు మగపిల్లాడు జన్మించాడు. అత్తగా ప్రమోషన్ పొందడంతో నిహారిక ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిహారిక అత్తగా ఫుల్ బిజీ అయ్యానంటోంది. ఆమె మాట్లాడుతూ.. మా అన్నకు కొడుకు పుట్టినప్పటినుంచి నాకెవరూ పనులు చెప్పడం లేదు.

సెపరేట్‌గా ఉంటున్నా..

ఎందుకంటే నేనెప్పుడూ వాడిని ఎత్తుకునే ఉంటున్నాను. లేకపోతే నీళ్లు తీసుకురాపో, ఆ పని చేయు అంటూ ఏదో ఒకటి చెప్తూనే ఉంటారు. వాడు పెద్దయ్యాక యాక్టర్ అవుతానంటే మాత్రం కచ్చితంగా నా బ్యానర్‌లోనే సినిమా తీస్తాను. ప్రస్తుతం నేను సెపరేట్‌గా ఉంటున్నాను. అలా అని కుటుంబానికి దూరంగా ఉండను. రెండురోజులకోసారైనా కచ్చితంగా ఇంట్లోవాళ్లందరినీ కలుస్తాను. ఎందుకంటే వీళ్లే నా జీవితం. హీరోయిన్‌గా సినిమా చేస్తా కుటుంబసభ్యుల ముందుకు వెళ్లానంటే నా ఒత్తిడినంతా మర్చిపోతాను. నా మొదటి సినిమా 'ఒక మనసు'లో నేనంత బాగా నటించలేదు. ఆ మూవీ కోసం నేను చాలా కష్టపడ్డాను. కానీ, అప్పుడు నాకు 20 ఏళ్లే! హీరోయిన్‌గా ఏదైనా మంచి సినిమా ఆఫర్ వస్తే చేయాలనుకుంటున్నాను. ఈ మధ్య వచ్చినవాటిలో మిరాయ్ మూవీ నచ్చింది. ఇటీవలే పుస్తకాలు చదవడం కూడా మొదలుపెట్టాను అని నిహారిక చెప్పుకొచ్చింది.



# 'స్పిరిట్' వైరల్.. ప్రభాస్ తండ్రిగా 'స్టార్ హీరో'!

హీరో ప్రభాస్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్'... ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చిన సమయం నుంచి ఎలాంటి వార్త వచ్చినా సరే క్షణాల్లోనే వైరల్ అయిపోతుంది. అయితే, తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. ఈ మూవీలో ప్రభాస్ తండ్రిగా మెగా హీరో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో వస్తున్న తాజా నివేదికల ప్రకారం.. స్పిరిట్ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ కోసం ఇప్పటికే ఆయన డేట్స్ ఇచ్చారని, ఈ సినిమాలో ప్రభాస్ తండ్రిగా ఆయన కనిపిస్తారని సమాచారం. ఇందులో ఆయన పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని టాక్. సందీప్‌రెడ్డి యానిమల్ సినిమాలో కూడా తండ్రి పాత్రకు చాలా ఎక్కువ ప్రాధాన్యతే ఉంటుంది. ఇదే క్రమంలోనే స్పిరిట్ మూవీలో ప్రభాస్ ఫాదర్ పాత్రకు కూడా ఎక్కువ స్పేస్ ఉంటుందని ఇండస్ట్రీలో ప్రచారం ఉంది. సందీప్ రెడ్డికి ఇష్టమైన నటుడు చిరంజీవి ఆయనతో ఒక ఫుల్ లెన్త్ సినిమా ఛాన్స్ వస్తే చేయాలని ఉందని కూడా చెప్పారు. ఇంతలో ఇలా స్పిరిట్‌లో చిరు భాగమైతే ఆయన సంతోషానికి హద్దులు ఉండవని చెప్పవచ్చు. సందీప్ ఆఫీస్‌తో పాటు తన ఇంట్లో కూడా చిరు ఫోటో ఉంటుంది. అంతలా మెగాస్టార్‌ను సందీప్‌రెడ్డి ఇష్టపడుతాడు. చిరంజీవి కూడా సందీప్, ప్రభాస్ ఇద్దరినీ చాలా ఇష్టపడుతారు. ఈ కాంబినేషన్ సెల్యులాయిడ్‌పై స్థిరపడితే.. ఇంకేముంది బాక్సాఫీస్ కలెక్షన్స్ మోత మోగాల్సిందే.. ఈ కాంబినేషన్ సినిమా వ్యాపారం పరంగా కూడా పాన్ ఇండియా రేంజ్‌లో చాలామందిని ఆకర్షిస్తుంది. అదనంగా, ఈ చిత్రంలో ప్రభాస్, సంజయ్ దత్ అన్నదమ్ములుగా కనిపిస్తారని ప్రచారం కూడా జరుగుతోంది. వారిద్దరూ ఇప్పటికే రాజా సాబ్ కోసం పనిచేస్తున్నారు. ఇప్పుడు, అందరి మనస్సులో వచ్చే పెద్ద ప్రశ్న ఏమిటంటే, చిరంజీవి ఈ చిత్రంలో భాగం కావడానికి ఖచ్చితంగా అంగీకరిస్తారా? ఇదే సందేహం చాలామందిలో ఉంది. నిజమే అయితే, ఫ్యాన్స్‌కు పండగే అవుతుంది. ప్రస్తుతానికి విశ్వంభర, మన శంకర వర ప్రసాద్ సినిమాలతో చిరంజీవి బిజీగా ఉన్నారు. రామ్ చరణ్, సందీప్ కాంబినేషన్‌లో ఒక సినిమా రానుందన కూడా కొద్దిరోజులుగా ప్రచారం ఉంది. అయితే, పెద్ది సినిమా తర్వాత ఈ మూవీ ఉంటుందని టాక్.



# అనుదీప్‌తో సినిమా చేస్తున్నా.. కామెడీ చేయడం చాలా కష్టమైన పని

శ్రీవిష్ణు నటించిన అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది అస్సామీ సుందరి కయాదు లోహర్ . ఈ ఏడాది ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్రాగన్ మూవీతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ జాతిరత్నాలు డైరెక్టర్ అనుదీప్‌తో సినిమా చేస్తుందట. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. అంతేకాదు కామెడీ చేయడం ఎంత కష్టమో చెప్పింది కయాదు లోహర్. నేను అనుదీప్ డైరెక్షన్‌లో వస్తోన్న ఓ సినిమాలో నటిస్తున్నా. ఈ మూవీ పూర్తిగా కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సినిమాలోని చాలా డైలాగ్స్ షూటింగ్ స్పాట్‌లో ఆలోచించి రాసినవే. ప్రతీ ఐదు నిమిషాలకోసారి వచ్చే సీన్ కొత్తగా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. కామెడీ చేయడం చాలా కష్టమైన పని. ఎందుకంటే నేను అనుదీప్ సార్‌తో ఓ సినిమా చేస్తున్నా. కామెడీ చాలా కష్టమని తెలుసుకున్నా. ఎందుకో నాకు తెలియదు కానీ దానికి భాష కూడా ముఖ్యమే. మీకు భాష తెలిసినప్పుడు దాని అర్థమేంటో.. ఆ సంస్కృతి ఏంటో మీకు తెలుస్తుంది. తద్వారా కామెడీ కూడా సహజంగానే వస్తుంది. సంస్కృతితోపాటు ప్రేక్షకుల నాడి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. నాకు నవ్వించే స్వభావం ఉందని నమ్ముతా. కానీ కామెడీ చేయాల్సి వస్తే మాత్రం అది చాలా కష్టమైన పని. అది షూటింగ్ చేసేటప్పుడు చాలా చాలా కష్టంగా ఉంటుంది. ప్రతీ పంచ్ సరిగ్గా వేయాలి.. ప్రతీ టేక్‌ను సరైన విధంగా వచ్చేలా చూసుకోవాలి. కామెడీ అనేది స్క్రిప్ట్‌పై ఆధారపడే కాకుండా స్పాట్‌లో ఆయన (అనుదీప్)చాలా డైలాగ్స్‌తో రాస్తుంటారు. నాకు ఒక డైలాగ్ ఉందంటే మళ్లీ ఐదు నిమిషాల తర్వాత మరో డైలాగ్ వస్తుంటుంది. ఈ సంభాషణలు, కామెడీ ప్రతీ సారి కొత్తగా మారుతూనే ఉంటాయి. ఒక నా భాష (అస్సామీ)లో కామెడీ చేస్తే అంత కష్టం కాదు. కానీ వేరే భాషలో చేయాలంటే చాలా కష్టం అంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ అనుదీప్ కయాదు లోహర్‌ను ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కయాదు లోహర్ 2021లో ముగిల్‌పేట అనే కన్నడ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మలయాళంలో పాథోన్‌పథం నూట్టుండు సినిమాలో నటించిన ఈ బ్యూటీ అనంతరం శ్రీ విష్ణు సరసన 'అల్లూరి' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మరోవైపు మరాఠీలో కూడా నటించింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,